ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 10, ఫిబ్రవరి 2026 16 పేజీలు






2వ పేజీలో...

# పంచింగ్.. స్టార్ట్

ముగిసిన ప్రచార పర్వం...

ఎన్నికల సామాగ్రి అందజేతకు ఏర్పాట్లు పూర్తి...

నేడు సిబ్బందికి పంపిణీ చేయనున్న అధికారులు...

మొదలైన ప్రలోభాల పర్వం...

డబ్బు మద్యం యూపీఐలతో ఓటర్లకు వల

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

మున్సిపల్ ఎన్నికలు రసవత్తర స్థాయికి చేరుకున్నాయి.. పోలింగ్ ప్రచార గడువు ముగియడంతో ప్రలోభాలు ఊపందుకున్నాయి... మైకులు బంద్ కావడంతో నిన్న మొన్నటి వరకు హోరెత్తిన ప్రచారం సోమవారం సాయంత్రం 5 గంటలతో మూగబోయింది.. మందు, విందుతో ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎన్నికల నిర్వహణకు అధికారులు చకచకా ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నికల సామాగ్రిని మంగళవారం సిబ్బందికి పంపిణీ చేయనున్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు మున్సిపాలిటీలు ఒక కార్పొరేషన్ లో ఎన్నికలు జరగనున్నాయి ఎంత ఖర్చయినా



2వ పేజీలో...

ఎసైన్డ్ భూముల్లో నిర్మాణాలకు విద్యుత్ కనెక్షన్లు

ఇదే మా తొలి ప్రాధాన్యత

పట్టణం యూనిట్‌గా పక్కా డ్రైయిన్స్

కోతుల సమస్యకు శాస్త్రీయ అన్వేషణ

జాతీయ రహదారిపై వేగ నియంత్రణకు బారికేడ్లు

ప్రతీ వార్డులో ఇళ్ళులేని కుటుంబాల సర్వే

పార్టీలకతీతంగా గూడు కల్పిస్తాం

ప్రభాతవార్తతో జూపల్లి దంపతుల ఎన్నికల హామీలు

## గ్రామ కంఠం ఇళ్ళ..

# క్రమబద్ధీకరణ

అశ్వారావుపేట/ప్రభాతవార్త

తమను గెలిపిస్తే అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని "గ్రామ కంఠం ఇళ్ళ" క్రమబద్ధీకరణకు అధిక ప్రాధాన్యతనిస్తామని సీనియర్ రాజకీయ నాయకులు జూపల్లి రమేష్, వారి సతీమణీ.,చైర్‌పర్సన్ అభ్యర్థిని శశికళ లు ప్రకటించారు. ఇంకొన్ని గంటల్లో పోలింగ్ ప్రారంభం కానున్న పరిస్థితుల్లో వారిని కలిసిన ప్రభాతవార్తతో వారిద్దరూ ముచ్చటించారు. దశాబ్దాల కాలంగా ఇక్కడ అనేక కుటుంబాల వారు గ్రామకంఠం లోనే నివాస గృహాలు నిర్మించుకుని జీవిస్తున్నారని, ఐతే వాటన్నింటికీ ఇంతకుముందు వరకూ ఉన్న మేజర్ గ్రామ పంచాయతీ ద్వారా ఇంటిపన్నులు, మంచినీటి సదుపాయాలూ ఉన్నప్పటికీ., ఇందులో చాలావరకూ పాతబడిపోయిన విషయాన్ని వారు ప్రస్తావించారు. ఒకవేళ ఆ విధంగా 70ఏళ్ళకు పైబడిన ఇళ్ళను కూల్చివేసి, వాటిస్థానే కొత్త నిర్మాణాలు చేపట్టడానికి ప్రస్తుతం సాంకేతికంగా అవరోధాలు ఎదురవుతు న్నాయన్నారు. మున్సిపాలిటీ హోదా వచ్చినందున ఈ సమస్య ఇప్పుడు మరింత పెరిగిన విషయాన్ని తాము గుర్తించామని చెప్పారు. ఐతే కొత్త నిర్మాణాల అనుమతులకు గానీ.,లేదా ఇంకా ఏదేని

# తొలకరి నాటికి సత్తుపల్లికి గోదావరి జలాలు



2వ పేజీలో...

త్వరలోనే పామాయిల్ ఫ్యాక్టరీ రైతులకు అందిస్తా

మిమ్మల్ని అభివృద్ధిని నమ్మి రాజకీయం చేస్తున్న

మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

ప్రతి వార్డుకి కోటి రూపాయలు నిధులు ఇస్తాం

మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో మంత్రి తుమ్మల

సత్తుపల్లి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

సత్తుపల్లి ప్రాంత రైతాంగానికి తొలకరి నాటికి గోదావరి జలాలు తీసుకొస్తానని, నా చిరకాల కోరిక సత్తుపల్లి ప్రాంత ప్రజలు పచ్చగా ఉండాలనేదే

# 11వ తేదీ తర్వాత మీ సంగతి తేలుస్తా!

చందాలు.. దందాలు చేస్తే.. కింద పడుద్ది జాగ్రత్త!..

కారుకూతలు కూస్తే బొక్కలోకి పంపడం ఖాయం..

ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార ముగింపు సభలో మంత్రి పొంగులేటి స్ట్రాంగ్ వార్నింగ్..

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

రాజకీయాల ముసుగులో అరాచకాలు చేస్తామన్నా...



2వ పేజీలో...

## నేతల తీరుపై

# మంత్రి నారాజ్..!!

5వ పేజీలో...

స్థానిక నాయకుల్లో లోపించిన ఐక్యత

ముందునుండే సొంత పార్టీలో కుమ్ములాట

ఎన్నికల ప్రచారంలో కానరాని జన సమీకరణ

స్థానిక తీరుపై సీనియర్ నాయకుల అసహనం...

రెండు గంటలపాటు గెస్ట్ హౌస్‌కే పొంగులేటి పరిమితం..

ఎండలో ఇబ్బందులు పడిన ప్రజలు

మంత్రులు, ఎంపీల పర్యటనల్లో ఇదివరకే బయటపడ్డ కొట్లాటలు...

కొత్తగూడెం, ప్రభాతవార్త



# పంచింగ్ స్టార్ట్

## మొదటి పేజీ తరువాయి..

సరే అనే రీతిలో వివిధ పార్టీల నాయకులు ముందుకు సాగుతున్నారు డబ్బులు లేకున్నా మిత్రులు బంధువుల వద్ద తీసుకోవడం లేదా అప్పు చేసేందుకు వెనకట్టడం లేదు చాలాకాలం తర్వాత ఎన్నికలు జరుగుతుండడంతో ఎలాగైనా విజయం సాధించాలని పట్టుదలతో అభ్యర్థులు ఉన్నారు.. అనేక మున్సిపాలిటీలలో నిత్యం మందు, విందుతో ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా విందులు కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. మద్దతుదారులు చేజారి పోకుండా జాగ్రత్త పడుతున్నారు. కొందరైతే ఓటుకు ఇంతని లెక్కలేసి డబ్బు పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తుంది..కొన్నిచోట్ల ఇండ్ల కు నేరుగా మద్యం చేరవేస్తున్నట్లు సమాచారం.

**కొరవడిననిగా నిఘా...!**

ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చులను నిఘా విభాగం పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించడం లేదు.ఇదే అదునిగ భావించిన అభ్యర్థులు ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తున్నారు.. ప్రభుత్వం పరిశీలకులను నియమించిన పోటీదారులు జాతర లా డబ్బు, మద్యం పంపిణీ చేస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారు.. పలుచోట్ల పోలీసులు నిఘా కనిపించడం లేదని అభిప్రాయం వ్యక్తం అవుతుంది..అక్కడక్కడ పోలీసులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ తెరవెనుక పంపిణీ పూర్తిస్థాయిలో ఆపలేకపోతున్నారన్న విమర్శలు ఉన్నాయి. పలుచోట్ల అందుబాటులో లేని ఓటర్లకు యూపీఐ ద్వారా డబ్బులు పంపిస్తూ ఓటు రా పట్టుకునేందుకు ఎవరికి వారు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు....

**నేతల పర్యటనలతో హోరెత్తిన ప్రచారం..!!**

మున్సిపల్ ఎన్నికలను పలు రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష బి ఆర్ఎస్ పార్టీలు వారి మద్దతుదారులను గెలిపించుకునేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహిం చారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర, వైరా మున్సిపాలిటీలలో ప్రచారం నిర్వహించగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏదులాపురం, కల్లూరు, సత్తుపల్లి, అశ్వారావుపేట,కొత్తగూడెం మున్సిపాలిటీలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక కార్నర్ మీటింగ్లలో ప్రసం గించారు. జిల్లాకు చెందిన తుమ్మల నాగేశ్వరరావు కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ తరపున ఇన్చార్జిగా ఉండటంతో ఆయన అక్కడికే పరిమితమయ్యారు. అదేవిధంగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వైరాలో, సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయా నంద్ కల్లూరు, సత్తుపల్లి మున్సిపాలిటీలలో పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. అదేవిధంగా ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇల్లందు మున్సిపాలిటీలో ప్రచారం చేయగా అశ్వారావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ అక్కడ బాధ్యతలు తీసుకొని ప్రచారం చేశారు. అదేవిధంగా బిఆర్ఎస్ తన అభ్యర్థులను గెలిపించుకునేందుకు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించింది.మాజీ రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వైరా మున్సిపాలిటీకి ఇన్చార్జిగా వ్యవహరించి ప్రచారం చేశారు.బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు ఏదులాపురం మున్సిపాలిటీ ఇన్చార్జి వ్యవరించగా అక్కడ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ప్రచార బాధ్యతలను మొత్తం తన మీద వేసుకొని అభ్యర్థులు గెలుపు కోసం కృషి చేశారు. మధిరలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్,సత్తుపల్లి,కల్లూరు లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య,కొత్తగూడెం లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, అశ్వారావుపేటలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, ఇల్లందులో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఇన్చార్జిలుగా ఉండి వారి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేపట్టారు.వీరితో పాటు మధిర,వైరా తదితరచోట్ల మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు సైతం ప్రచారం నిర్వహించారు,, ఈ రెండు పార్టీలతో పాటు సిపిఐ జాతీయ కమిషన్ సభ్యుడు నారాయణ కూడా ఏదులాపురం మున్సిపాలిటీలో ప్రచారం నిర్వహించారు.సోమవారం ప్రచారానికి చివరి రోజు కావడంతో కాంగ్రెస్, బిఆర్ఎస్, పార్టీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు నిర్వహించారు ఏదులాపురంలో మంత్రి పొంగులేటి అనుచరులు భారీ సంఖ్యలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఏదులాపురంలో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు.

**పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి...**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బుధవారం ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలలో అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బందికి మంగళవారం ఎన్నికల మెటీరియల్ను అందజే యనున్నారు వారు వెంటనే పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఎన్నికల ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంది.. జిల్లాలోని 5 మునిసిపాలిటీలు ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి లలో గల 117 వార్డులలో 242 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేశారు సత్తుపల్లి మునిసిపాలిటిలో 28830, మధిరలో 25679, వైరా లో 24689, ఏదులా పురంలో 45256, కల్లూరు మునిసిపాలిటీలో 18866 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగిం చుకొనున్నారు. ఎన్నికల నిర్వహణకు 55 మంది ఆర్వో లు, 55 మంది ఏఆర్వో లు, 291 మంది పిఒ లు, 948 మంది ఓపిఓ లు, 26 మంది జోనల్ అధికారులు, 10 ఫ్లయింగ్ స్క్వాడ్, 10 ఎస్ఎస్టి టీములు సిద్ధం చేశారు..

ఎన్నికల ఖర్చు నిఘాకు 5 గురు వ్యయ పరిశీలకులను , 2 సభ్యుల అకౌంటింగ్ టీములను ఏర్పాటు చేశారు.పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాల ఏర్పాటు చేశారు.ఎన్నికల నిర్వహణకు ఏదులాపురానికి 166, కల్లూరు కు 96, సత్తుపల్లి కి 113, మధిర కు 106, వైరా కి 99 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశారు .మునిసిపాలిటీల్లోని 242 పోలింగ్ కేంద్రాల్లో 25 సెన్సిటివ్, 33 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి, భద్రతా చర్యలు పటిష్టం చేశారు..

# తొలకరి నాటికి సత్తుపల్లికి గోదావరి జలాలు

## మొదటి పేజీ తరువాయి..

నా ఆశయమని మన రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివర రోజైన సోమవారం సత్తుపల్లి ,కల్లూరు , మున్సిపాలిటీలలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ఆధ్వర్యంలోజరిగిన భారీమోటార్ సైకిల్ ర్యాలీలో ఓపెన్ టాప్ వాహనంపై మంత్రి తుమ్మల ప్రజలకు అభివాదం తెలుపుతూ రోడ్ షోలో పాల్గొన్నారు. అనంతరం సత్తుపల్లి రింగ్ రోడ్ లో జరిగిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ పూజ్యులు పెద్దలు స్వర్గీయ ఎన్టీ రామారావు దగ్గరనుంచి నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడుతున్నానే తప్ప ఏనాడు నా సొంతానికి పని కావాలని అడగలేదని, మిమ్మల్ని, అభివృద్ధిని నమ్ముకుని రాజకీయం చేస్తున్నానని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా గుర్తు చేశారు. 40 ఏళ్లుగా నన్ను ఆదరించి ఆశీర్వదిస్తున్న మిమ్మల్ని నా ఊపిరి ఉన్నంతవరకు మర్చిపోను ఎక్కడున్నా ముందు సత్తుపల్లి నియోజకవర్గానికి ప్రాధాన్యత ఇస్తానని మంత్రి తుమ్మల అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని ఏంసూరు మండలం కల్లూరు గుడం గ్రామంలో 100 కోట్ల రూపాయల అంచనా తో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీని త్వరలో నిర్మాణాలు పూర్తి చేసి రైతులకు అంకితం చేస్తామని తద్వారా వేలాది మంది రైతులు ఈ ఫ్యాక్టరీని ఉపయోగించుకుంటారని మంత్రి తుమ్మలన్నారు. తాను ఏ ప్రభుత్వంలో ఉన్న గోదావరి జలాలు కావాలి, రైల్వే లైన్లు కావాలి,. జాతీయ రహదారులు కావాలి, విమానాశ్రయాలు కావాలని అడిగాను తప్ప నాకు ఏనాడు ఇది కావాలి అని అడగలేదని మంత్రి తుమ్మల అన్నారు. త్వరలో భుగ్గపాడు ఫుడ్ పార్క్ ను అన్ని వసతులతో ప్రారంభించి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తానని తద్వారా 3,000 మంది కార్మికులకు ఉపాధి కలుగుతుందని అన్నారు. నాడు పూజ్యులు స్వర్గీయ జలగం వెంగళరావు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు దీటుగా మీ అందరూ సహకారం, శ్రీరామచంద్రుల ఆశీస్సులతో అభివృద్ధి చేశానని ఖమ్మం జిల్లాకు అవసరమైన అన్ని రకాల సౌకర్యా లు సమకూర్చేందుకు కృషి చేస్తున్నాని ఈ సందర్భంగా మంత్రి అన్నారు.

**కల్లూరు రోడ్ షోలో... మంత్రి తుమ్మల...**

సత్తుపల్లి నియోజకవర్గం లో కల్లూరు సత్తుపల్లి రెండు మున్సిపాలిటీలకు బుధవారం జరుగుతున్న ఎన్నికల్లో ప్రచార గడువుచివరి రోజు అయిన సోమవారం జరిగిన రోడ్ షోలో మంత్రి తుమ్మల కల్లూరులో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి ప్రతి వార్డు అభివృద్ధికి కోటి రూపాయలు నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల ప్రజలకు హామీ ఇచ్చారు. కల్లూరు పట్టణంలో సోమవారం కృష్ణ మ్యాంగో మార్కెట్ నుంచి డీఎస్పీ ఫంక్షన్ హాల్ వరకు ప్రధాన రహదారి గుండా కాంగ్రెస్ శ్రేణులు మోటార్ సైకిల్ తో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అగ్రభాగాన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, పొంగులేటి ప్రసాద్ రెడ్డి ల తో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఓపెన్ టాప్ జీపుపై ప్రజలకు అభివాదం చెబుతూ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఫంక్షన్ హాల్ వద్ద మంత్రి తుమ్మల మాట్లాడుతూ రైతులు సంక్షేమం కోసం రెండు లక్షల రుణమాఫీని, లక్ష కోట్ల రూపాయలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాఫీ చేసిందని, రైతులకు బోనస్ పేరుతో 13 వేల కోట్ల రూపాయలు రైతులకు అందించడం జరిగిందని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. పదేళ్ల గవర్నమెంట్లో పేదవాడికి ఒక్క ఇల్లు ఇప్పించలేని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మున్సిపల్ ఎన్నికల్లో పగటి వేషాలు పోతున్నాడని, ఆయన వేషాలు ప్రజలు నమ్మేటట్లు లేరని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్లు నేరజా చౌదరి ,దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శివ వేణు, మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి చల్లగుండ్ల నరసింహారావు, జిల్లా ,మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, వందనపు సత్యనారాయణ, దొడ్డ శ్రీనివాసరావు, ఇమ్మినేని ప్రసాదరావు, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు భాస్కరరావు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.

# గ్రామ కంఠం ఇళ్ళ క్రమబద్ధీకరణ

## మొదటి పేజీ తరువాయి..

ఇతరత్రా వెసులుబాట్లు దక్కేలా తాము ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈవిషయంలో ఎవ్వరూ ఏవిధమైన అనుమానాలూ పెట్టుకోవాల్సిన అవసరం లేదని కూడా అన్నారు.

**ఎసైన్డ్ భూముల్లోని ఇళ్ళకు విద్యుత్ కనెక్షన్లు**

ఈ మున్సిపాలిటీలో భాగంగా ఉండే గుర్రాలచెర్వు, పేరాయగూడెం, అలానే అశ్వారావుపేటలోని కొంత భాగం ఇలా పలు ప్రాంతాల్లో 104, 108,1228 ప్రభుత్వ సర్వే నెంబర్లలో ఈమధ్యకాలం దాకా ఇళ్ళను నిర్మించుకున్నారని, కాగా గడచిన రెండు మూడేళ్ళుగా ఇలాంటి బాపతు వాటికి అవరోధాలు ఎదురైన విషయాన్ని కూడా వారిద్దరూ ప్రస్తావించారు. గతంలో గ్రామ పంచాయతీ ఉన్నప్పుడు చూసీచూడనట్లుగా అవకాశం లేకున్నా నిర్మాణాలకు ఏదోరూపంలో పరోక్షంగా అనుమతులు లభించేవనీ.,ఐతే ఈమధ్య కాలంలో అసలు ప్రాథమికంగా "విద్యుత్‌మీటర్ల" కు కూడా సావకాశం లేకుండా పోయిందని వారు నొచ్చుకున్నారు. మున్సిపాలిటీ నుంచి సర్టిఫికెట్ లేకపోతే.,విద్యుత్ మీటర్లు రావని, ఎసైన్డ్ భూమి కాబట్టి అసలు మున్సిపల్ అధికారులు సర్టిఫికెట్లు ఇవ్వడంలేదని, ఇలా ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేసుకునే వారికి పర్మినెంట్ అనుమతులు ఎలాగూ రావు కనీసం వారికి విద్యుత్ కనెక్షన్లయినా ఇస్తే.,ఏదోలా గూడు ఏర్పాటు చేసుకుంటారని, తాను ఈవిషయాన్ని ఎంఎల్ఏ ఆదినారాయణ ద్వారా.,ఇప్పటికే రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకువెళ్ళినట్లు జూపల్లి దంపతులు వెల్లడించారు. ఈరోజు ఇక్కడ రిజిస్టర్డ్ ఇళ్ళస్థలాల ధరలు సామాన్యుడికి అందుబాటులో లేవనీ, అందువల్ల కాస్త చౌకలో లభించే ఎసైన్డ్ భూముల్లోని ఇళ్ళ స్థలాల్లోనైనా పేదల నివాస అవసరాలు తీరాలనే సదాశయంతో ఈ కార్యక్రమాన్ని తామొక యజ్ఞంలా పూర్తిచేస్తామని వారు పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు.

**పట్టణం యూనిట్‌గా డ్రెయిన్ వ్యవస్థ**

మున్సిపాలిటీ పరిధిలో మురుగునీటి పారుదల సమస్య తీవ్రంగా ఉన్నదని అంగీకరిస్తూ.,పట్టణం యూనిట్‌గా కాంక్రీట్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టవలసి ఉన్నదని.,ప్రభుత్వ స్థాయిలో దీనిమీద హైలెవెల్ డెలిగేట్స్‌తో చర్చించామన్నారు. శాసనసభ్యులు ఆదినారాయణ దీనిపై ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని, ఎంత ఖర్చయినా ఈ మహత్తర ప్రాజెక్ట్‌ని పూర్తిచేసి, పట్టణంలో సంపూర్ణ పారిశుధ్యం సాధిస్తామని అన్నారు.

**అతి త్వరలో సెంట్రల్ లైటింగ్ పూర్తి**

పేరుకే గత ప్రభుత్వ హయాంలో ఈ సెంట్రల్ లైటింగ్ మంజూరీ వచ్చినా అది కేవలం కాగితాలకే పరిమితమైందని, తొలుత సింగరేణి నిధులనుంచి తీసుకుని, తర్వాత దాన్ని మార్చి ఆర్అండ్‌బి కి ఎటాచ్ చేసిన విషయాన్ని వీరిద్దరూ గుర్తు చేశారు. డివైడర్ టు డ్రెయిన్ తారు రోడ్ గానీ.,విద్యుత్ వ్యవస్థ షిఫ్టింగ్ కి గానీ మొదటి శాంక్షన్లో ప్రొవిజన్స్ పెట్టలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ అడ్డంకులనన్నింటినీ తొలగించుకుంటూ.,అదనపు నిధులు సమకూర్చుకుంటూ 80శాతానికి పైగా సుందరీకరణ పూర్తిచేశామని, అతి త్వరలో సంపూర్ణంగా ప్రజలకు అందిస్తామని వీరు హామీ ఇచ్చారు.

**పరిష్కార వేదిక**

తమను గెలిపిస్తే వారంలో ఒకరోజు ప్రజా పరిష్కార వేదిక ఏర్పాటు చేసి.,పట్టణంలోని ప్రతీ పౌరుడి సమస్యలను తీర్చేందుకు చిత్తశుద్ధితో పాటుపడతామని వారన్నారు. ప్రజలనుంచీ కూడా ఇందులో సూచనలు సలహాలు తీసుకుని ముందుకు వెళతామని చెప్పారు. తమ విజయం కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న ఎంఎల్ఏ జారె ఆదినారాయణకు, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, ఇతరత్రా సమస్త కాంగ్రెస్ శ్రేణులందరికీ జూపల్లి దంపతులు కృతజ్ఞతలర్పించారు.

# 11వ తేదీ తర్వాత మీ సంగతి తేలుస్తా!

## మొదటి పేజీ తరువాయి..

ఫోన్లలో బెదిరింపులకు దిగినా సహించేది లేదు. 11వ తేదీ ఎన్నికలు ముగియనివ్వండి.. హద్దులు దాటిన ప్రతి ఒక్కరి లెక్క తేలుస్తా. చందాలు, దందాలు చేస్తే కింద పడుద్ది జాగ్రత్త! తింగరి వేషాలు వేస్తే ఊరుకోం.. చట్టప్రకారం మీ అందరినీ బొక్కలో వేయించడం ఖాయం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యర్థులను హెచ్చరించారు. ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద సోమవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు.

ప్రచార పర్వంలో ప్రత్యర్థుల తీరుపై మంత్రి నిప్పులు చెరిగారు. "ఎవరైనా కారుకూతలు కూస్తే చట్టరీత్యా ఉక్కుపాదం మోపుతాం. మీ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరు. మీ దందాలకు, దౌర్జన్యాలకు ప్రజలు ఈ ఎన్నికలతో ఫుల్ స్టాప్ పెట్టబోతున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి.. అశాంతి సృష్టించాలని చూస్తే ఉక్కుపాదం మోపుతాం" అని స్పష్టం చేశారు.రంగురంగుల కండువాలు వేసుకుని వస్తున్న నాయకులను మంత్రి సూటిగా నిలదీశారు. "అభివృద్ధి చేయాలంటే ప్రభుత్వ సాయం ఉండాలి. అధికారంలో ఉన్న మేమే పనులు చేయగలం. ఏ అధికారం ఉందని మీరు మేలు చేస్తామంటూ ప్రజల వద్దకు వస్తున్నారు? పదేళ్లు అధికారంలో ఉన్న ఆ ఖిదొరఖిలకు పేదలకు ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం లేదు" అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్త రేషన్ కార్డులు, హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు వంటి ఎన్నో సంక్షేమ ఫలాలను అందించామని గుర్తుచేశారు.

ఏప్రిల్‌లో ఖిఇందిరమ్మఖి ఇళ్లు....వచ్చే ఏప్రిల్ నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపడతామని మంత్రి ప్రకటించారు. "ప్రభుత్వ భూముల్లో ఇళ్లు వేసుకున్న పేదలకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాదే. ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా" అని హామీ ఇచ్చారు. మున్నేరు వరద బాధితులకు అండగా ఉన్నామని, వచ్చే వర్షాకాలం నాటికి రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు.సభ అనంతరం వరంగల్ క్రాస్ రోడ్డు నుంచి నాయుడు పేట సర్కిల్ వరకు వేలాది మందితో జరిగిన భారీ ర్యాలీలో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

## పొట్టిశ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేస్తాం

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*

కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే అశ్వారావుపేట రింగ్‌రోడ్ సెంటర్‌లో 20 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేస్తామని బిఆరఎస్ పేట ఎన్నికల ఇంచార్జి సోమవారం జరిగిన ప్రచారంలో పేర్కొన్నారు. రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆరాధ్యుడు పొట్టి శ్రీరాములు 20 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని, అశ్వారావుపేట మున్సిపాలిటీలో బిఆరఎస్ గెలిస్తే ఇంటిపన్ను వసూలు చేయబోమని ప్రకటించారు. గులాభిదళం ఓటర్లను ఆకర్షించేందుకు టాక్స్‌ఫ్రీ అస్త్రాన్ని ప్రయోగించడం హాట్ టాపిక్‌గా మారింది.

## రైతుల ప్రయోజనాలకు విఘాతం కల్పిస్తున్న వాణిజ్య ఒప్పందం

*కారేపల్లి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*

దేశంలో రైతుల ప్రయోజనాలను తీరని విఘాతం అమెరికా వాణిజ్య ఒప్పందం వల్ల జరుగుతుందని జిల్లా రైతు కూలి సంఘం కార్యదర్శి కోటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన తెలియజేసి ఎమ్మార్వో కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూరైతు వ్యతిరేక అమెరికా భారత వాణిజ్య ఒప్పందం నుండి వైదొలగాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం అమెరికా ఒత్తిడి లొంగిపోయి భారతదేశం రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే లోపాయి కారి ఒప్పందం తో దేశ రైతాంగ ఉత్పత్తులు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ఒప్పందం వలన దేశ మొత్తం దేశ వ్యవసాయమే సంక్షోభంలోకి కూరుకుపోయి దేశంలో ఆహార ధాన్యాల కొరత ఏర్పడుతుందని తెలిపారు ఒకే దేశం ఒకే విధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం తెచ్చే చట్టాలు విద్యుత్ విత్తన చట్టాలు రైతాంగాన్ని తీవ్రంగా నష్టపరిచేది వీటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు .కేంద్రం దానాలకు నిరసనగా 12న జరిగే దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో రైతాంగం పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం డివిజన్ కార్యదర్శి గుగులోత్ తేజ నాయక్ మండల అధ్యక్షులు వద్దే వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు పొలకాని సత్తిరెడ్డి సహాయ కార్యదర్శి కొలిచారం శ్రీనివాస్ సభ్యులు కనకారావు గుగ్గల రామారావు టేకులగూడెం సర్పంచ్ గుమ్మడి సందీప్ టి యు సి ఐ జిల్లా నాయకులు ధరావత్ సక్రు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రావుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

### వామపక్ష పార్టీల నాయకులు

*దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :*

దేశవ్యాప్తంగా ఈ నెల 12వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని వామ పక్ష పార్టీలు, అనుబంధ ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉప అధ్యక్షుడు దొడ్డ లక్ష్మీ ్మనారాయణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ జిల్లా సెక్రెటరీ మెంబర్ అమర్ల పూడి రాము మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కార్మికులకు, పేద ప్రజలకు వ్యతిరేకంగా పని పనిచేస్తుందన్నారు. నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని రైతులకు నష్టం



చేసే విత్తన చట్టం, విద్యుత్ సవరణ చట్టం ,నూతనంగా తీసుకువచ్చిన ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలని పలు డిమాండ్లతో దేశవ్యాప్త సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. అన్ని రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, అసంఘటిత కార్మికులు ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, సిపిఐ మండల కార్యదర్శి సుంకుపాక ధర్మ, రైతు సంఘం జిల్లా నాయకులు పండూరి వీరబాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చెన్నుబోయిన బ్రహ్మయ్య, ఆదివాసి గిరిజన సంఘ నాయకులు రావుల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీని పట్టుకున్న పోలీసులు

*దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొవ్వూరు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని అచ్యుతాపురం క్రాస్ రోడ్ వద్ద దమ్మపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఇసుక లారీని మైనింగ్ శాఖ అధికారులకు అప్పగించామని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## 20న చలో ఢిల్లీ జంతర్ మంతర్

**సూర్ వీర్ సేవలాల్ మహారాజ్ 287 వ, జయంతి ఉత్సవాలు**

**గిరిజన విద్యార్థి సంఘం, నంగారా బేరి లంబాడి హక్కుల పోరాట సమితి**

**ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుశీల బాయ్**

*కామేపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*

నంగారా బేరి,లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ నెల 20న చలో ఢిల్లీ జంతర్ మంతర్ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల బాయ్ సోమవారం తెలిపారు.సూర్ వీర్ సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్స వాల ను తొలిసారి ఢిల్లీ కేంద్రంగా భారత దేశం లోని అన్ని రాష్ట్రాలకు తెలిసే విధంగా న్యూ ఢిల్లీ జంతర్ మంతర్ లో అనుమతి తీసుకొని మహా భోగ్ బండారో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వ్యవస్థాపక అధ్యక్షులు ధారావత్ గణేష్ నాయక్, బంజర జాతీయ కార్యవర్గ అధ్యక్షులు వెంకట్ సారథ్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బంజారా ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలవు దినం,రాష్ట్ర పండుగగా జరుపుకోవాలని కోరారు.అన్ని రాష్ట్రాలలో ఈనెల 15 నుండి 28 వరకు అన్ని సంఘాల నాయకులు ఉత్స వాలనువిజయవంతంగా నిర్వహించాలని కోరారుసూర్ వీర్ సేవాలాల్ మహారాజ్ ప్రతిమ ను పార్లమెంట్ సెంట్రల్ హాల్లో పెట్టాలని కోరారు.బంజారా బిడ్డలు మాట్లాడే గోరు బోలె (భాష) ను భారత రాజ్యాంగం ఎనిమిదో షెడ్యూల్ లో చేర్చాలని,వివిధ రాష్ట్రాల్లో ఉన్న బంజారాలను ఎస్టి క్యాటగిరి లో చేర్చాలని,లక్కీషా బంజారా ఫోటోలు పార్లమెంట్ సెంట్రల్ హాల్లో పెట్టా లని ఆమె కోరారు.గిరిజన జనాభా దామా షా ప్రకారం రిజర్వేషన్ శాతాన్ని పెంచాల ని,మైదాన ప్రాంతంలో నివసిస్తున్న అటువంటి గిరిజనులకు రాజకీయంగా, సామాజికంగా ఆర్థికంగా ప్రాధాన్యత కల్పించాలని అన్నారు.తాండ గ్రామ పం చాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీ లుగా చేసి ఒక్కో పంచాయతీకి 10 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని, తిరుపతిలోని హా బావాజీ ఆస్తులు అన్య క్రాంతం కాకుండా కాపాడాలని కోరారు.ఇతర కులాలను ఎస్టి జాబితాలో చేర్చవ ద్దన్నారు.ముమ్ముందు లంబాడి హక్కుల పోరాట సమితి అన్ని రాష్ట్రాల్లో స్థిరంగా నిలబడి హక్కుల సాధన కోసం పోరాటం చేస్తుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు తేజవత్ రాందాస్ నాయక్,దారావత్ కిషన్ నాయ క్, మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు, తేజ వత్ స్వాతి బాయ్, ఇల్లందు నియోజకవ ర్గ ఇన్చార్జి వాంకుడో శేఖర్ నాయక్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి బాయ్,జిల్లా నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు,విద్యా ర్థి గిరిజన సంఘ నాయకులు తదితరు లు పాల్గొన్నారు






## విద్యుదాఘాతంతో కేబుల్ ఆపరేటర్ మృతి

*కారేపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :*

విద్యుదాఘాతంతో సింగరేణి మండల కేంద్రానికి చెందిన కేబుల్ ఆపరేటర్ మృతి చెందిన సంఘటన సోమవారం మధ్యాహ్నం ఇల్లెందులో



చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి రజక బజారుకు చెందిన జూపల్లి లాలయ్య (41) ఇల్లెందు మండలంలో కేబుల్ ఆపరేటర్ గా పని చేస్తున్నాడు. ఇల్లెందు కరెంట్ ఆఫీస్ సమీపంలో ఖమ్మం ప్రధాన రహదారి పక్కన డిష్ కేబుల్ విద్యుత్ స్తంభాల పైనుండి లాగే క్రమంలో కరెంట్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. లాలయ్యకు భార్య, నలుగురు కుమార్తెలు, ఒ కుమారుడు ఉన్నారు. సంఘటన స్థలాన్ని ఇల్లెందు పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేశారు.

## ద్విచక్ర వాహనం బస్సు ఢీ తప్పిన ప్రాణాపాయం, తీవ్ర గాయాలు

*అశ్వాపురం,ప్రభాతవార్త, పిబ్రవరి 09*

అశ్వాపురం మండలం సర్వయపాడు బంజర గ్రామానికి చెందిన వజ్జ ప్రవీణ్‌పాల్వంచ వైపు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా, పాల్వంచ నుండి బి టి పి ఎస్ ప్లాంట్ వైపు



వెళ్తున్న బస్సును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రవీణ్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి.రెండు కాళ్ల విరగడంతో పాటు బొటనవేలు తెగిపడిపోయింది.తలకు బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం అవుతూ మాట్లాడలేని స్థితిలో ఉండగాఅక్కడి స్థానికులు వెంటనే స్పందించి సమీప ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్‌కు తరలించి ప్రథమ చికిత్స అందించారు.అనంతరం మెరుగైన చికిత్స కోసం 108 అంబులెన్స్ ద్వారా భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం., ప్రవీణ్ హెల్మెట్ ధరించి ఉండటంతో ప్రాణాపాయం తప్పిందని స్థానికులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతి

*పెనుబల్లి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త*

పెనుబల్లి మండలంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రైవేటు ఆర్టీసీ డ్రైవర్ కి తీవ్ర గాయాలై మృతి చెందాడు. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలో జాతీయ రహదారిపై సోమవారం బైక్ ని బొగ్గు లారీ ఢీకొట్టడంతో బైక్ పై వెళుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడు పెనుబల్లి గ్రామం బీసీ కాలనీకి చెందిన రాయల ప్రకాష్ (35)గా గుర్తించారు. సత్తుపల్లి డిపోకి చెందిన ఓ ప్రైవేటు ఆర్టీసీ బస్సు డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. పెనుబల్లి ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించగా మార్గ మధ్యలో మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు ప్రమాదానికి కారణమైన బొగ్గు టిప్పర్ లారీని డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.



## నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మె లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి జి పద్మ కార్మికులకు పిలుపునిచ్చారు సమ్మె సన్నాహ సదస్సు వివో ఏల సంఘం మండల కార్యదర్శి నాగరాజు అధ్యక్షతన సిఐటియు ఆధ్వర్యంలో ములకపాడు గ్రామం వద్ద జరిగింది ఈ సందర్భంగా జి పద్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెల్లో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి కార్మికులు హక్కులను కాలరాసేందుకు కుట్రలు చేస్తుందని. 29 కేంద్ర కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులకు భద్రత లేకుండా నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేసింది అని అన్నారు ఈ కోడ్ ల ఫలితంగా కార్మికులు కట్టు బానిసత్వంలోకి నెట్టే ప్రమాదం ఉందని కనీస వేతనం సంఘం పెట్టే హక్కు సమ్మె చేసే హక్కు జీతం పెంచే హక్కులు భద్రత సంబంధించిన హక్కులు మొత్తం రద్దు చేసి పెట్టుబడిదారులు కార్పొరేట్ యజమానులకు ప్రయోజనాల కోసమే నాలుగు లేబర్ కోడలు తీసుకొచ్చిందని అన్నారు తక్షణమే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత ఈఎస్ఐపిఎఫ్ స్కీములకు బడ్జెట్ పెంచాలని వర్కర్లందని ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలని జి రాంజీ చట్టని రద్దు చేయాలని విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని విత్తన చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఫిబ్రవరి12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో స్కీం వర్కర్లుగా ఉన్న అందరూ పాల్గొనాలని. అంగన్వాడీ ఆశ మధ్యాహ్నం భోజనం ఐకెపి వివో ఏ గ్రామపంచాయతీ బిల్డింగ్ అమాలి ఆటో ఎస్ ఎల్ ఎస్ మిషన్ భగీరథ హాస్టల్ డైలీ పెట్రోల్ బంక్ తదితర రంగాల కార్మికులు అందరు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సంఘాల మండల నాయకులు అంగన్వాడి నాయకులు కమలాదేవి జానకమ్మ ఆశ వర్కర్స్ నాయకులు శిరోమణి నర్సు గ్రామపంచాయతీ నాయకులు రామకృష్ణ భవాని మిడ్డీమీల్ నాయకులు కుమారి సీతమ్మ ఐ కె పి వి ఓ నాయకులు సడాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు బెంచీలు వితరణ

దుమ్ముగూడెం. ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని రామారావుపేట ఒడ్డుగుంపు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలకు డాక్టర్స్ ఫ్యామిలీ లైన్స్ క్లబ్ భద్రాచలం సభ్యులు అండగా నిలిచారు పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం 24,000 రూపాయల విలువచేసే బల్లలను (డెస్కులు) సోమవారం ఆ పాఠశాలలకు అందించారు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు లైన్స్ క్లబ్ తమ వంతు సాయం అందించింది ఈ బల్లల ఏర్పాటుతో విద్యార్థులు కింద కూర్చోవాల్సిన అవసరం లేకుండా, సౌకర్యవంతంగా పాఠాలు వినే అవకాశం కలుగుతుందని వారు అభిప్రాయపడ్డారు మారుమూల గ్రామాల్లోని పాఠశాలలను గుర్తించి పిల్లల విద్యకు తోడ్పడుతున్న క్లబ్ సభ్యులను గ్రామస్తులు మరియు ఉపాధ్యాయులు అభినందించారు ఈ సందర్భంగా విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం ద్వారా వారిలో చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని లైన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డాక్టర్స్ ఫ్యామిలీ మెంబర్ లు కమలా రాజశేఖర్ వనజ మోహనరావు భారతి నారాయణ్ రావు పవన్ సిద్దారెడ్డి నరసింహా చారి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జె జ్యోతి లైన్స్ క్లబ్ బాధ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పిఆర్టియు ఆవిర్భావ వేడుకలు

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :






పి.ఆర్ .టి. యు. టి ఎస్ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం పి .ఆర్. టి. యు .టి ఎస్, ప్రాంతీయ కార్యాలయం భద్రాచలం లో పి. ఆర్. టి .యు ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కారంపూడి దశమ్ బాబు పతాక ఆవిష్కరణ గావించారు . పి ఆర్ టి యు సీనియర్ రిటైర్డ్ నాయకులు మాదిరెడ్డి రామ్మోహన్రావు, ప్రదీప్ కుమార్ లను సన్మానించారు .ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధనకొండ శ్రీనివాసరావు, బెక్కంటి. శ్రీనివాసరావు ,రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు శ్రీనివాసరావు, నాగులు, సైదులు, మంగయ్య, భద్రాచలం మండలం, ఉపాధ్యక్షులు బాసు, దుమ్ముగూడెం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దగ్గుపల్లి. శ్రీనివాసరావు ,బొల్ల. మల్లికార్జునరావు ,సీనియర్ పి. ఆర్. టి .యు కార్యకర్తలు పవన్ కుమార్ ,వెంకటేష్, పటేల్ ,నాగరాజు ,నిశ్చల్ కుమార్, శంకరయ్య, రామకృష్ణ ,శ్రీమతి కేజీయ, పొడపాటి. శ్రీనివాసరావు, సత్యదాస్ ,రామారావు, బాలేందర్, కిషన్ ,మోహన చారి, బి. శ్రీనివాసరావు కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ముందు జరిగే రిలే దీక్షలు విరమణ

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :



భద్రాచలం ఐటిడిఏ ధర్నా చౌక్ లో గత ఏడు రోజులుగా భద్రాచలంలో న్యాయ కళాశాలను మంజూరు చేయాలని డిమాండ్ తో జరిగిన రిలే దీక్షలు సోమవారం నాడు విరమణ భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలుపుతూ విరమణ ప్రకటించారు .. ఏజెన్సీలో ఆదివాసి చట్టాల అమలుకు దీర్ఘకాలిక పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో అమరులకు దండలు వేసి వారి స్ఫూర్తితో పోరాట పటిమ అవలంబించాలని సూచించారు. ఆదివాసి హక్కుల పరిరక్షణ రాష్ట్ర అధ్యక్షులు ఇర్ప రాజు సంఘీభావం తెలుపుతూ త్వరలో కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ఒకరోజు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కన్వీనర్ సోందే వీరయ్య . రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ. రాష్ట్ర కార్యదర్శి పూనేమ్ సాయి. ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్,చర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ పూణ్ణే వరప్రసాద్, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు పూణ్ణే నాగేశ్వరరావు, సున్నం సుబ్బయ్య, పాయం సన్యాసి, పాయం రామచంద్రరావు కారం సాయమ్మ, ఊయక పార్వతి, పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :

మంగళవారం విద్యుత్ లైన్ మరమ్మత్తు కారణంగా కుర్రాజుల గుట్ట, చర్ల రోడ్డు, రాజుపేట కాలనీలో, అల్లూరి సీతారామ కాలనీ, జగదీష్ కాలనీ మరియు భగవాన్దాస్ కాలనీలకు ఉదయము 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని తెలియజేశారు.




## వార్త కథనాలు అద్భుతం

- ఎటపాక సిఐ కన్నప్ప రాజు, ఎస్సై అప్పలరాజు

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :



వార్త కథనాలు అద్భుతంగా ఉంటాయని ఎటపాక సీఐ కన్నప్ప రాజు, ఎస్సై అప్పలరాజులు ఉద్ఘాటించారు. సోమవారం వార్త దినపత్రిక భద్రాచలం టౌన్ రిపోర్టర్ సొల్లేటి శ్రీ ఆధ్వర్యంలో వార్తాపత్రిక కు చెందిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వార్త కథనాలను చరవాణిలో చూస్తుంటామని, నిజాలను నిర్భయంగా రాయడంలో వార్త పత్రిక ముందుంటుందని, ప్రభుత్వ యంత్రాంగానికి, ప్రజలకు మధ్య వారధిల పని చేస్తుందని కొనియాడారు. ఈ నూతన సంవత్సరం మరింత మెరుగ్గా ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకుని వస్తూ ప్రజల మన్ననలు పొందాలని, వార్తాపత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తూకంలో మోసం చేసిన వ్యక్తులకు గ్రామస్తుల పెనాల్టీ

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

ఏజెన్సీలో అమాయక ఆదివాసీలను ఆసరాగా చేసుకొని పత్తి కొనుగోలు చేయుటకు ఇతర ప్రాంతాల నుండి వస్తున్న వ్యక్తులు తూకంలో మోసాలకు పాల్పడుతూ ఆదివాసీల కష్టాలను దోచుకుంటున్నారు వివరాల్లోకెళ్తే చెరుపల్లి గ్రామానికి చెందిన కొంతమంది రైతులు వద్ద కొత్తగూడెం పరిసర ప్రాంతాల నుండి పత్తి కొనుగోలు చేయడానికి వచ్చిన వ్యక్తులు తూకంలో మోసానికి పాల్పడ్డారు సుమారు రెండు క్వింటాల పత్తి వరకు తూకంలో మోసం చేశారు పత్తి కొనుగోలు చేసిన వ్యక్తులు తీసుకువచ్చిన ఎలక్ట్రానిక్ కాటా పై కొందరరు రైతులకు అనుమానం వచ్చింది వారు కొనుగోలు చేసిన పత్తిని మరొక కాటాలో వేసి చూడగా సుమారు రెండు క్వింటాల వరకు తేడా వచ్చింది దీంతో రైతులు వారిని నిలదీశారు గ్రామస్తుల సమక్షంలో పంచాయతీ నిర్వహించగా పత్తి వ్యాపారస్తులకు 40 వేల రూపాయల జరిమానాను గ్రామ పెద్దలు విధించారు.

## సమకూరిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం

- తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భద్రాచలం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగినదని తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం తన చాంబర్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భద్రాచలం రెవెన్యూ పరిధిలోని ప్రజలు వివిధ సమస్యల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని, ఇందులో ముఖ్యంగా గ్రామ పంచాయతీ, ఎలక్ట్రికల్, రెవెన్యూ శాఖకు సంబంధించిన అర్జీలు (06) దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, వాటిని పరిశీలించి వీలైనంత తొందరగా సమస్యలు పరిష్కారం కొరకు ఆయా శాఖలకు పంపించడం జరిగిందని, ప్రజలు పెట్టుకున్న అర్జీలు పరిష్కారం దిశగా విచారణ జరిపి దరఖాస్తుదారినికి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన అన్నారు. ఇకనుండి ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ శాఖలలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా ప్రజావాణి ద్వారా పరిష్కరించుకోవాలని, మండల స్థాయి అధికారులు ప్రజావాణి యందు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్, విద్యుత్ శాఖ మరియు ఐకెపి శాఖలు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల వేదన ...అరణ్య రోదనేనా....?

- నాలుగు నెలలుగా జీతాలు లేని కార్మికులు
- గొడ్డు చాకిరి చేస్తున్నా బుక్కెడు బువ్వకు పైసలు లేవు
- నాలుగు నెలలుగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు

అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 09:

అశ్వాపురం మండలంలోని పారిశుద్ధ్య కార్మికులు,మల్టీ పర్పస్ ఉద్యోగులు గత నాలుగు నెలలుగా జీతాలు లేక అల్లాడిపోతున్నారు.ఆర్థిక వెసులుబాటు లేక వారి కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారింది.ఎన్నిసార్లు అధికారులతో మొరపెట్టుకున్నా పట్టించుకునే వారే లేక వారు పడుతున్న వేదన అరణ్య రోదనగా మిగిలిపోయింది.పొద్దుగాల లేచిన దగ్గర నుండి పొద్దు పోయిందాకా గ్రామంలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ,చెత్తా చెదారం లేకుండా,మురుగు నీరు నిల్వ ఉండకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా వారు చేసే కృషి వెలకట్టలేనిది.కరోనా వంటి కష్టకాలంలో కరోనా వ్యాప్తి చెందకుండా,ప్రజల ప్రాణాలను తమ ప్రాణాలను అడ్డం వేసి కరోనా ఉధృతి కి ఎదురేగి వారి వంతు పాత్ర నిర్వర్తించిన తీరు అద్వితీయం,అమోఘం.ఇప్పటికీ కూడా తాము ప్రతిరోజూ నిర్వర్తిస్తున్న విధులతో పాటు అదనంగా ప్రభుత్వం నుండి వచ్చినటువంటి అదేశాలు వచ్చినా,సర్వేల వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నా ఎక్కడ కూడా రాజీ లేకుండా పనిచేసే మొట్టమొదటి వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే వారే గ్రామ పంచాయతీ లోని మల్టీ పర్పస్ ఉద్యోగులు మాత్రమే,ఇంతటి కష్టం చేస్తున్నా వారికి ఇచ్చే వేతనం 9500 రూపాయలు మాత్రమే,నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలనంటుతున్న పరిస్థితుల్లో వారికి ఇచ్చే వేతనం కుటుంబ భారాన్ని మోయటంలో ఏ



మూలకు సరిపోవట్లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ వేతనాలు కూడా సరిఅయిన సమయానికి రావట్లేదని గ్రామాలలో గొడ్డు చాకిరి చేస్తున్న తినటానికి బుక్కెడు బువ్వకు డబ్బులు దొరకట్లేదని పంచాయతీ కార్మికులు వాపోతున్నారు. ఇటువంటి ఉద్యోగులకు నెలలకు నెలలు జీతాలు ఇవ్వటంలో పాలకులు శీతకన్ను వేశారు.నెలల తరబడి జీతాలు అందక కుటుంబ పోషణ భారమై అత్యంత దుర్భరమైన పరిస్థితుల్లో బతుకుతున్నామని,పిల్లలకు స్కూలు ఫీజులు కట్టలేక,అటు పాఠశాలల యాజమాన్యాల ఒత్తిడితో,తమ పిల్లలకు సమాధానం చెప్పుకోలేక ,వారి పసి హృదయాలపై ఇటువంటి విషయాలు చెప్పి గాయాలు చేయలేక దిక్కు తోచని స్థితిలో ఉన్నామని,సమస్యల తో నిద్ర కూడా పట్టని రాత్రులతో సావాసం చేస్తున్నామన్నారు.కార్మికులు కానీ,వారి కుటుంబ సభ్యులు కానీ అనారోగ్యానికి గురైతే అత్యవసర పరిస్థితుల్లో ఆదుకునే నాథుడే లేక అడ్డికి పావుషేరు లెక్క వడ్డీలకు తెచ్చి వాటికి వడ్డీలు కట్టలేక ఆర్థికంగా తమ కుటుంబాలు చిక్కి శల్యమవుతున్నాయన్నారు.ఒక గ్రామ పంచాయతీ లో పనిచేసే వాటర్ మెన్ కు జీతాలు రాక 7 నెలలు దాటింది.గ్రామంలో తన సైకిల్ మీద గ్రామం మొత్తం ఇంటింటికి తిరుగుతూ గ్రామంలో ఉన్న రెండు వాటర్ ట్యాంక్ కు అనుసంధానంగా ఉన్న పైప్ లైన్ లకు గేట్ వాల్స్ ను కంట్రోల్ చేస్తూ ప్రతీ వీధికి నీళ్లను ఎటువంటి ఆటంకం కలుగకుండా సరఫరా చేస్తున్న అతని సైకిల్ టైరు పంక్చర్ అయితే దానిని కూడా మరమ్మత్తు చేసుకోలేని దుస్థితిలో, ఆర్థికంగా అటువంటి దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నాడంటే ఆ మల్టీ పర్పస్ ఉద్యోగుల వేతన బాధలు అర్థంచేసుకోవచ్చు. ప్రభుత్వం తక్షణమే తమ సమస్యలపై దృష్టి పెట్టి కుటుంబాలు రోడ్డు మీద పడకుండా ఆదుకోవాలని తక్షణమే జీతాలు చెల్లించాలని వారు కోరుతున్నారు.



- మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి
- జి పి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు



గ్రామపంచాయతీ లలో మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులందరికీ పి.యఫ్, ఈ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కారోబార్ లందరికీ 24 వేల జీతం, కార్మికులకు 18 వేల రూపాయలు జీతం ఇచ్చిఉద్యోగ భద్రత కల్పించాలని,ప్రతి నెలా క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు యడేల్లి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రస్తుతం ఉన్న జీతాల బకాయిలను తక్షణమే చెల్లించి కార్మికులను ఆదుకోవాలని,లేని పక్షంలో దశలవారి ఆందోళనలకు కార్మికులం సిద్ధమవుతామని ,ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# నేతల తీరుపై మంత్రి నారాజ్..!!

- స్థానిక నాయకుల్లో లోపించిన ఐక్యత
- ముందునుండే సొంత పార్టీలో కుమ్ములాట
- ఎన్నికల ప్రచారంలో కానరాని జన సమీకరణ
- స్థానిక తీరుపై సీనియర్ నాయకుల అసహనం...
- రెండు గంటలపాటు గెస్ట్ హౌస్ కే పొంగులేటి పరిమితం..
- ఎండలో ఇబ్బందులు పడిన ప్రజలు
- మంత్రులు, ఎంపీల పర్యటనల్లో ఇదివరకే బయటపడ్డ కొట్లాటలు...

కొత్తగూడెం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

అధికార పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తల మధ్య ఎంత సఖ్యత ఉంది... అందరూ ఎంత ఐక్యతతో కార్పొరేషన్ ఎన్నికల్లో పనిచేస్తున్నారనే విషయం సోమవారం బహిర్గతమైంది. స్థానిక నాయకులు ఒకరితో ఒకరు కలిసికట్టుగా పనిచేయడం లేదనే విషయం స్వయానా మంత్రి సమక్షంలో తేటతెల్లమైంది. కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో స్వయాన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చారు. అయితే మంత్రి పర్యటన ఉందని ముందే అన్ని ఏర్పాట్లు చేయాల్సిన స్థానిక నాయకులు ఎవరికి వారు యమునా తీరే అన్నట్లుగా ఉండటంతో నేతల తీరుపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. రామవరంలోని 6 డివిజన్లతో పాటు కొత్తగూడెం సూపర్ బజార్ లో జరిగిన కార్నర్ మీటింగ్ లో కూడా మంత్రికి చేదు అనుభవం ఎదురైనట్లు తెలుస్తోంది. సుమారు 10 నుండి 15 నిమిషాల వరకు మైక్ ఏర్పాటు చేయకపోవడంతో మంత్రి అసహనంతో మోనంగానే ఉండిపోవాల్సి వచ్చింది. దీనికి తోడు ప్రచారానికి సరైన జన సమీకరణ కూడా లేదు. అదేవిధంగా సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో ప్రచారానికి వచ్చిన ప్రజలు ఎండలో ఇబ్బందులు పడాల్సి వచ్చింది అధికార పార్టీ తమదే ప్రచారం చేసినా చేయకపోయినా గెలిచి తీరుతామని అనుకున్నారు ఏమో తెలియదు కానీ స్వయానా మంత్రి ప్రచార సమయంలో సరైన ఏర్పాట్లు చేయకపోవడంపై సర్వత్ర విమర్శలు వినబడుతున్నాయి.

**- స్థానిక నాయకులలో లోపించిన ఐక్యత...**

వారంతా సొంత పార్టీ వారే ఒకే పార్టీలో పని చేయాల్సిన వారు... కానీ ఒకరంటే ఒకరికి పడదు.. ఇన్ని రోజులు హస్తం పార్టీలో ఉన్న అంతర్గత విభేదాలు ఎన్నికల ప్రచార పుణ్యమా అని మంత్రి ఎదుట బట్టబయలు అయ్యాయి. స్వయానా మంత్రి పర్యటన చేస్తున్నారంటే ఎవరికి వారు మంత్రి నుంచి మంచి ప్రశంసలు అందుకోవాలని అత్యుత్సాహంతో లేనిపోని హంగు ఆర్భాటాలు ఎక్కడలేని ఆధార బాధరా చూపిస్తూ తామే అన్ని దగ్గరుండి చేస్తున్నామని ఓ కవరింగ్ ఇచ్చుకునేందుకు... చాలా మంది నాయకులు ముందు వరుసలో ఉంటారు. అయితే ఇక్కడ మాత్రం మంత్రి వచ్చి ప్రచారంలో పాల్గొన్నా కానీ జన సమీకరణ చేయకపోవడం మైకు ఏర్పాటు చేయకపోవడం అసలు స్థానిక నాయకులే సమయానికి రాకపోవడం పలు ఆరోపణలకు తావిస్తోంది. అయితే హస్తం పార్టీలో స్థానిక నేతల మధ్య ఐక్యత లేదని విషయాన్ని ఆ పార్టీ కార్యకర్తలే బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

**- మంత్రులు, ఎంపీల పర్యటనల్లో ఇదివరకే బయటపడ్డ కొట్లాటలు...**

నేతల్లో గ్యాప్ ఉన్న విషయాన్ని ఇటీవల జరిగిన ఓ మీటింగ్ లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి బహిరంగంగానే పేర్కొనడం నేతల మధ్య వర్గపోరుకు అద్దం పడ్తొంది. మంత్రి వచ్చిన ప్పుడు హంగూ ఆర్భాటం తప్ప పార్టీని గెలిపించుకోవడంపై పెద్దగా దృష్టి పెట్టడం లేదని కార్యకర్తల్లో చర్చ సాగుతొంది. అదే విదంగా మంత్రితో పాటు ఖమ్మం ఎంపీ, ఇంచార్జీ మంత్రి కొండ సురేఖ నగరంలో పర్యటన సందర్భంగా మీడియాకు సమాచారం లేకపోవడం గమనార్హం. మీడియాకు సమాచారం ఇచ్చే నాదుడే కరువయ్యారని కార్యకర్తల్లో చర్చ సాగుతొంది. డీసీసీ అధ్యక్షురాలితో పాటు ఇప్పటి వరకు నేతలు మున్సిపల్ ఎన్నికల్లో కనీసం ప్రెస్మీట్ కూడా పెట్టకపోవడం పట్ల కార్యకర్తల్లో చర్చానీయాంశంగా మారింది.

**- ఎన్నికల ప్రచారంలో కానరాని జన సమీకరణ...**

కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం చివరి రోజు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం లో ఉన్న ఆరు డివిజన్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు వచ్చారు. అయితే స్థానిక నాయకులు జన సమీకరణ చేయడంలో విఫలమయ్యారని, ప్రచారంలో పాల్గొన్న ప్రజలను చూస్తే అర్థమవుతుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. కింది స్థాయి కార్యకర్తలను సైతం లెక్కచేయడం లేదని స్థానిక నాయకులు ఎవరిని పట్టించుకోకుండా ఒంటెద్దు పోకడలతో దురుసుగా ప్రవర్తించడంతోనే స్వయానమంత్రికి ఆగ్రహం తెప్పించే పనులు చేస్తున్నారంటూ సీనియర్ నాయకులూ గుసగుసలాడుకుంటున్నారు. మంత్రి ప్రచారం అంటే అధిక సంఖ్యలో జన సమీకరణ చేయాల్సి ఉండగా కేవలం పదుల సంఖ్యలోని జనం ఉండడంతో, అందులోనూ 10 నుండి 15 నిమిషాల వరకు మైకు ఏర్పాట్లు చేయకపోవడంతో మంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. దీనికి తోడు ప్రచారానికి వచ్చిన వారు ఎండలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారంటూ.. స్థానిక నాయకుల తీరుపై మంత్రి అసహనం వ్యక్తం చేస్తూ చివరి రోజు ప్రచారాన్ని మమ అనిపించినట్లు తెలుస్తోంది.

**- రెండు గంటల పాటు గెస్ట్ హౌస్ కే పొంగులేటి పరిమితం**

కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో ఉన్న అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం చేయడానికి వచ్చిన మంత్రి పొంగులేటి రెండు గంటల పాటు కొత్తగూడెం ఇల్లందు గెస్ట్ హౌస్ కే పరిమితమైనట్లు తెలుస్తోంది. స్థానిక నాయకులు జన సమీకరణ చేయకపోవడం అదేవిధంగా ప్రచారానికి అవసరమైన మైక్ ను కూడా ఏర్పాటు చేయడంలో నిరక్ష్యం చేయడం స్వయానా మంత్రి ప్రచారానికి వస్తే ఇలా ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరించడం తీరుపై మంత్రి అసహనం వ్యక్తం చేసినట్లు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు మంత్రి పర్యటన అని తెలిసినా కానీ నాయకుల తీరు మారడం లేదని ప్రచారానికి వచ్చిన మంత్రి రెండు గంటల పాటు రెడీ అయి కూర్చున్నా కానీ జన సమీకరణ కాలేదని డిలే చేయడంతో స్థానిక నాయకులు ఏ మేరకు పార్టీ కోసం పనిచేస్తున్నారో అర్థమవుతుందని ఆ పార్టీ కార్యకర్తలే గుసగుసలాడుకుంటున్నారు. ఎన్నికల ప్రచార సమయంలో సరైన ఏర్పాట్లు లేకపోవడం జన సమీకరణ కూడా కనపడకపోవడంతో మంత్రి అసహనంతో ఏదో నవమాత్రంగానే ప్రచారం చేసి వెళ్లిపోయారని సొంత పార్టీ వారే చెప్పుకుంటున్నారు.

**- ట్రాఫిక్కు అంతరాయం...**

మంత్రి ప్రచార పర్యటన సందర్భంగా ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొత్తగూడెం సూపర్ బజార్ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడంతో ఎంజీ రోడ్డు మొత్తం అర కిలోమీటర్ వరకు వాహనాలు నిలిచిపోయాయి. 3 టౌన్ సెంటర్ లో అంబులెన్సు ట్రాఫిక్ లో ఉండగా మంత్రి గమనించి దారి ఇవ్వాలని చెప్పి పంపించారు. అయితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ రోడ్డుపై ఉండడం వాహనదారులకు దారిలేక పోవడంతో సుమారు 15 నిమిషాల వరకు మరో అంబులెన్స్ ట్రాఫిక్ లో చిక్కుకుపోయింది. మంత్రి పర్యటన ఉంటే తమను ఎందుకు ఇబ్బంది పెడుతున్నట్లు అని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# భారత వ్యవసాయాన్ని అమెరికాకు తాకట్టు పెడతారా

కామేపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:

భారతదేశ ఆర్థిక వ్యవస్థను,వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసే విధంగా అమెరికా సామ్రాజ్యవాదంతో కేంద్రంలోని బీజేపీ ప్ర భుత్వం కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందా న్ని తక్షణమే రద్దు చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.వి.రాకేష్ డిమాండ్ చేశారు.పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం కామే పల్లి మండల కేంద్రంలో నిరసన కార్యక్ర మం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్.వి.రాకేష్ మాట్లాడుతూ అమెరికా నుండి వచ్చే ఆహార ఉత్పత్తులు, సరుకు లపై సుంకాలను తగ్గిస్తూ కుదుర్చుకున్న ఈ ఒప్పందం వల్ల దేశీయ వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఒప్పందం ప్రభావం కేవ లం వ్యవసాయంపైనే కాకుండా, పశుపా లన,దేశీయ చిన్న తరహా పరిశ్రమలపై కూడా తీవ్రంగా ఉంటుందని,ఇది దేశ ఆర్థిక స్వవలంబనను దెబ్బతీస్తుందని పేర్కొన్నారు.చిన్న, సన్నకారు రైతులు వ్యవ సాయ రంగంపై ఆధారపడ్డ లక్షలాది మంది కూలీలు ఉపాధి కోల్పోయి,నిరు ద్యోగ సమస్య మరింత జటిలమయ్యే ప్ర మాదం ఉందని హెచ్చరించారు.దేశానికి నష్టకరమైన ఇటువంటి ఒప్పందాలను ప్రజలు, ప్రజాస్వామికవాదులు ముక్తకం ఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు.దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న బీజేపీ ప్రభుత్వం,తక్షణమే ఈ ఒప్పందాల నుండి వైదొలగాలని, లేనిపక్షంలో ప్రజల ఆగ్రహా నికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు చల్ల రాజు,కిషన్,సత్రాం, రాము, రాజేష్, దాస్,హరీష్,అశోక్ తదితరులు పాల్గొన్నా రు.

# విద్యార్థి ప్రణవి డిస్ట్రిక్ట్ టైక్వాండో సీఎం కప్లో రెండవ స్థానం సాధించిన సంబరం



నాగబాబు,ఉపాధ్యాయులూ, విద్యార్థులు పాల్గొని ప్రణవికి అభినందనలు తెలిపారు.ఈ విజయం పాఠశాల గర్వకారణమని వారు భావిస్తున్నారు.

పాల్వంచ,ఫిబ్రవరి 09,ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణ పరిధిలోని కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీ చైతన్య స్కూల్ 7వ తరగతి విద్యార్థిని కె. ప్రణవి,డిస్ట్రిక్ట్ స్థాయి టైక్వాండో సీఎం కప్ క్రీడా పోటీల్లో ప్రతిభ చూపి జిల్లాలో రెండవ బహుమతిని గెలుచుకుంది.సిఆర్ క్లబ్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో జరిగిన ఈ పోటీలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అనేక మంది యువ క్రీడాకారులు పాల్గొన్నారు.వీరిలో కె.ప్రణవి తన నైపుణ్యంతో కీలక పోటీలను అధిగమించి రన్నరప్ స్థానం సాధించడం విశేషం.ఈ సాఫల్యానికి తన కోచ్, పాఠశాల వ్యవస్థాపకులు, శ్రీ చైతన్య పాఠశాల సిబ్బందికి తన కృతజ్ఞతలు తెలియచేసిన ప్రణవి,మరిన్ని పోటీలలో పాల్గొని మెరుగైన సాధన చేయాలని ఆశించింది.ప్రణవి విజయాన్ని పాఠశాల వారు ఘనంగా జరుపుకున్నారు.సోమవారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన అభినందన సమావేశంలో ప్రిన్సిపల్ రమ్య, డీన్ మధు,సి ఇన్చార్జి

# నాణ్యమైన వైద్య సేవలు అందించాలి...

**- రుద్రంపూర్ డిస్పెన్సరీని ఆకస్మిక తనిఖీ చేసిన సీఎంఓ**

రుద్రంపూర్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ డిస్పెన్సరీ ని సింగరేణి సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వైద్య పరీక్షల కోసం వచ్చిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులను డిస్పెన్సరీ లో కల్పించుచున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. డిస్పెన్సరీ మెడికల్ సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఏం. పరశురాములు ను రుద్రంపూర్ డిస్పెన్సరీలో అత్యవసరకు వైద్య సేవలు కల్పించుటకు కావాల్సిన సదుపాయాలను ఏమేమి అవసరమున్నయో అడిగి వాటిని త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకున్నటకు సంబంధిత అధికారులను ఆదేశిస్తానని తెలియజేసి





డిస్పెన్సరీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, ల్యాబ్ పరికరాలను పరిక్షించడం జరిగింది. అలాగే ఫిజియోథెరపీ యూనిట్ ను పరిశీలించి త్వరలోనే ఫిజియోథెరపీ యూనిట్ పూర్తి చేసి వాటి సేవలు త్వరలోనే అందుబాటుకు వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రంపూర్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెండో రోజు సీఎం కప్ జిల్లాస్థాయి పోటీలు

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:



ఖేలో ఇండియా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా లో భాగంగా బాలికల కబడ్డీ అండర్ 17 విభాగం పోటీలు హోరా హోరీగా జరిగాయి. అదే విదంగా 5 అసెంబ్లీ నియోగికవర్గాల నుండి దాదాపు 100 మంది బాలికల ఈ ఖేలో ఇండియా, సీఎం కప్ డిస్ట్రిక్ట్ లెవెల్ లీగ్ లో పాల్గొన్నారు. వీరిలో




ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారుల ను ఖేలో ఇండియా పోర్టల్ లో నమోదు చేయడం జరుగుతుందని, తదుపరి వీరిని ఖేలో ఇండియా ట్రైనింగ్ సెంటర్ లో శిక్షణకు ఎంపిక చేయబడుతుందని జిల్లా క్రీడల అధికారి ఎం. పరంధామరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్జిఎఫ్ సెక్రెటరీ నరేష్, కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ స్వాతిముత్యం, స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది తిరుమలరావు, పి. లక్ష్మయ్య పాల్గొన్నారు. విజేతలకు సర్టిఫికెట్, మెడల్స్ ప్రధానం చేయడం జరిగింది.

# కౌంటింగ్ ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:



2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు గాను మైక్రో అబ్జర్వర్లు, ఆర్వోలు, ఏఆర్వోలు, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్ పాల్గొని కౌంటింగ్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా, అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. కౌంటింగ్ సమయంలో ప్రతి దశలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ, చిన్న తప్పిదానికైనా అవకాశం లేకుండా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్ సూపర్వైజర్లు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి, తమ బాధ్యతలను అత్యంత జాగ్రత్తగా, సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో, చట్టబద్ధంగా, సమర్థవంతంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత కౌంటింగ్ సిబ్బందిపై ఉందని తెలిపారు. అలాగే ఓట్ల లెక్కింపు సమయంలో పూర్తి నిష్పక్షపాతత్వం, పారదర్శకతతో పాటు ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా పాటించడం అత్యంత అవసరమని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, తమ విధులను నిబద్ధతతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. శిక్షణ సందర్భంగా ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని కౌంటింగ్ సిబ్బందికి సూచించారు. అంతకుముందు మాస్టర్ ట్రైనర్ పూనపాటి సాయి కృష్ణ పాల్గొని, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు, విధి విధానాలు, చెక్ లిస్టులు, వివిధ ఫారాలు, లెక్కింపు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, లోపాలు తలెత్తకుండా పాటించాల్సిన అంశాలను సవివరంగా వివరించి కౌంటింగ్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# విలేకరులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి: జలాల్

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:



ఎన్నికల ప్రచారంలో భాగంగా పాల్గొన్న మంత్రికి పొంగులేటి జలాల్ సమస్యలను విన్నవించారు. నిరుపేదలకు స్థలం, ఇండ్లు, విలేకరులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, వెన్నెల నగర్ పేరు యధావిధిగా ఉండేలా అక్కడ నీటి కరెంటు సౌకర్యం కల్పించేలా నిరుపేదలందరికీ ఇండ్లు ఇచ్చేలా కృషి చేయాలని కోరారు. సిపిఎం కాంగ్రెస్ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇతరుల బెదిరింపులకు అదిరింపులకు భయపడకుండా ఓట్ల ద్వారా సమాధానం చెప్పాలని ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడడం జరిగింది.

# ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ పూర్తి...

**- 288 పోలింగ్ కేంద్రాలు...1036 మంది ఎన్నికల అధికారులు...**

**- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:

ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అమయ్ కుమార్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి తదితర అధికారుల సమక్షంలో ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో నిర్వహించనున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు ఓపిఓలు చొప్పున ఎన్నికల సిబ్బందిని, అదనంగా 20 శాతం రిజర్వు సిబ్బందిని రాండమైజేషన్ విధానం ద్వారా కేటాయించినట్లు తెలిపారు. అశ్వారావుపేట మున్సిపల్ పరిధిలో మొత్తం 42 మంది ప్రిసైడింగ్ అధికారులు, 126 మంది ఓపిఓలను కేటాయించినట్లు తెలిపారు. ఇల్లందు మున్సిపల్ పరిధిలో మొత్తం 62 మంది ప్రిసైడింగ్ అధికారులు, 187 మంది ఓపిఓలను కేటాయించినట్లు వివరించారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 241 మంది ప్రిసైడింగ్ అధికారులు, 723 మంది ఓపిఓలను కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. మొత్తంగా జిల్లాలోని 288 పోలింగ్ కేంద్రాలకు గాను 345 మంది ప్రిసైడింగ్ అధికారులు, 864 మంది ఓపిఓలు కలిపి మొత్తం 1036 మంది ఎన్నికల అధికారులను కేటాయించినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో సమన్వయంతో విధులు నిర్వర్తిస్తూ పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.



# అసమానతలేని సమాజం కోసం అమరుల త్యాగం చిరస్మరణీయం

**- బాణాపురంలో సిపిఐ(ఎం) అమరవీరుల**

**విగ్రహావిష్కరణ సభలో జాన్ వెస్లీ**

**ముదిగొండ ప్రభాతవార్త:** సామాజిక అసమానతలు, దోపిడీ లేని సమాజం



కోసం అమరవీరులు తమ జీవితాలను అంకితం చేశారని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. బాణాపురం గ్రామంలో సిపిఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ సీనియర్ నాయకులు, అమరవీరులు బాజీ హనుమంతు, గండ్లూరి కిషన్ రావు, మొక్క చిన్న నరసయ్య విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌తో కలిసి విగ్రహాలను లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గండ్లూరి ఫంక్షన్ హాల్‌లో పార్టీ మండల నాయకులు పంద్రకొల రాంబాబు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో జాన్ వెస్లీ మాట్లాడుతూ, కులం-మతం అనే భేదాలు లేకుండా కలిసి బతకాలని, పోరాటాల ద్వారానే బతుకులు మారుతాయని అమరవీరులు ప్రజల్లో చైతన్యం నింపారన్నారు. బాణాపురం అమరవీరులు భూస్వామ్య పెత్తందారుల ఆగడాలకు ఎదురొడ్డి ప్రజల పక్షాన నిలబడి చేసిన పోరాటం కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. ఐదు దశాబ్దాల క్రితం గ్రామాల్లో మనిషి-మనిషి మధ్య ఉన్న వర్గ, వర్ణ వ్యత్యాసాలను రూపుమాపేందుకు వ్యవసాయ కూలీలు, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం వారు తపించారని తెలిపారు. బాజీ హనుమంతు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ నిరాడంబర జీవితాన్ని గడిపారని, గండ్లూరి కిషన్ రావు, మొక్క చిన్న నరసయ్య త్యాగాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని జాన్ వెస్లీ విమర్శించారు. రూ.53 వేల కోట్ల బడ్జెట్‌లో ప్రజా





సంక్షేమాన్ని విస్మరించారని, కోట్లాది కూలీల ఉపాధికి సరైన కేటాయింపులు లేవన్నారు. పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ దేశ సంపదను లూటీ చేస్తున్నారని ఆరోపించారు. కనీస వేతనం అమలు చేయాలని ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శ్రమజీవుల కోసం ఎర్రజెండా ఎప్పటికీ పోరాడుతుందని స్పష్టం చేశారు. కేరళలో సిపిఐ(ఎం) పాలన ప్రజలకు ఇండ్లు, ఉపాధి, వైద్యం, విద్య ఉచితంగా అందిస్తూ ఆదర్శంగా నిలిచిందన్నారు. అనంతరం మాట్లాడిన సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ, బాణాపురం గ్రామ వీరులు గ్రామ, మండల, జిల్లా స్థాయిని దాటి రాష్ట్ర స్థాయిలో పార్టీకి వన్నె తెచ్చారని కొనియాడారు. గండ్లూరి కిషన్ రావు 50వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఈ సభ, అమరవీరుల ఆశయాలు భవిష్యత్తుకు దారి చూపుతున్నాయనడానికి నిదర్శనమన్నారు. "భూమి పంచాలి-కూలి పెంచాలి" అనే నినాదంతో సాగిన పోరాటాలు ముదిగొండను కమ్యూనిస్టు ఉద్యమంలో పోరాటాల కొండగా నిలిపాయన్నారు. కమ్యూనిస్టుగా జీవించాలంటే ధైర్యం, నిబద్ధత అవసరమని, అమరవీరులు ప్రజల మధ్యనే జీవించి ప్రజల కోసమే పోరాడి అమరులయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, మన్నేపల్లి సుబ్బారావు, చింతలచెరువు కోటేశ్వరరావు, రాయల వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి వరప్రసాద్, పాలవాయి పాండురంగారావు, మద్దినేని దశరథరామయ్య, చావా ముత్యాలరావు, ఐద్వా జాతీయ కమిటీ సభ్యురాలు బండి పద్మ, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, మండల నాయకులు టీఎస్ కళ్యాణ్, వేల్పుల భద్రయ్య, కూరపాటి శ్రీనివాసరావు, చింతకాయల రామారావు, కోలేటి ఉపేందర్, అరుణ, మందరపు పద్మ, పయ్యావుల పుల్లయ్య, సామినేని రామారావు, మేడి రవి, పార్టీ శ్రేణులు, అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# బోనకల్ గ్రామం 11వ వార్డు మెంబర్ కృషితో మంచినీటి సమస్యకు పరిష్కారం

**బోనకల్, ప్రభాతవార్త :**



గ్రామపంచాయతీ పరిధిలోని నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు పరిధిలోనే 11.వ వార్డు నెంబర్ ఉప్పర శీను ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన ఆయన, గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ కొండ మరియు అధికారుల సహకారం తో అవసరమైన పనులను వేగవంతంగా చేపట్టిస్తున్నారు. మంచినీటి సరఫరా సక్రమంగా అందేలా పైపులైన్ మరమ్మతులు, నీటి వనరుల పరిశీలన వంటి పనులు కొనసాగుతున్నాయి. ఈ చర్యలతో 11 వ వార్డులో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వార్డు నెంబర్ ఉప్పర శీను ప్రజా సమస్యలపై స్పందిస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తుండటం అభినందనీయమని గ్రామస్తులు తెలిపారు.

# ఆందోళన వద్దు మానసిక ప్రశాంతతే ముఖ్యం

**- డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. వేణు మాధవ రావు**

**- పిల్లల మానసిక ఆరోగ్యం ఒత్తిడి నిర్వహణపై**

**డాక్టర్లచే సదస్సు**

**ఖమ్మం వైద్య విభాగం, ఫిబ్రవరి 9(ప్రభాతవార్త) :**

విద్యార్థులు ఆందోళన చెందకుండా మానసిక ప్రశాంతతో ఉంటే పరీక్షలలో మంచి ఫలితాలు సాధిస్తారని డిప్యూటీ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వేణుమాధవ్ అన్నారు. సోమవారం ముస్తఫనగర్ పట్టణ ఆరోగ్యం కేంద్రం డా. రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ మైనార్టీస్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ లో విద్యార్థుల మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నివారణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. వేణు మాధవ రావు ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. పిల్లలు ఆరోగ్యంగా వుండాలని, ఆరోగ్యవంతమైన విద్యార్థులు సమాజానికి, దేశానికి వరమని, ఆరోగ్యంగా వున్నప్పుడే పిల్లలు మానసికంగా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని, ఇష్టంగా చదువుకుంటారని, మానసికంగా కూడా ప్రశంతంగా వుండి మంచి మార్కులు సాధిస్తారని, పిల్లలు టెన్షన్ లేకుండా ఫ్రీ గా వుండాలని చెప్పారు. సైకియాట్రిస్ట్ డా. అల్తాఫ్ పిల్లల మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నివారణ గురించి మాట్లాడారు. ఆందోళన చెందవద్దు అని, అనవసరపు ఒత్తిడికి లోనైతే ఆందోళన చెందుతారని, చక్కని ప్రణాళిక రూపొందించుకొని





పరీక్షలకు సిద్ధం కావాలని, టీచర్లు చెప్పే సలహాలు, సూచనలు జాగ్రత్తగా విని ఆచరణలో పెట్టాలని, రాత్రంతా నిద్రపోకుండా చదవడం మంచి పద్ధతి కాదని, అలా చదవడం వల్ల అనేక రకాలుగా నష్టపోతారని, ప్రతీరోజు పొద్దున్నే రెండు, మూడు గంటలు చదవడం అలవాటు చేసుకోవాలని, మంచి ఆహారం, సరిపడా మంచి నీళ్ల తీసుకోవాలని, రాత్రి పూట భోజనం తర్వాత మూడు లేదా నాలుగు గంటలు చదువుకొని ప్రశంతంగా నిద్ర పోవాలని, అప్పుడే చదివిన సబ్జెక్ట్ సరిగ్గా గుర్తుంటాయని , ఆందోళన వల్ల భయం, చిరాకు, అసహనం కలుగుతాయని, పరీక్షల భయాన్ని వదిలేయాలని, కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలని, సెల్ ఫోన్లు తక్కువగా ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా. అరుణాదేవి, సి.హెచ్.ఓ. రాజేశ్వరి, ఎన్.సి.డి. కో ఆర్డినేటర్ సత్యనారాయణ, హెచ్.ఈ.ఓ. సత్యనారాయణ, ముస్తఫనగర్ ఆరోగ్య సిబ్బంది, స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీతయ్య ఆశయ సాధన కోసం కృషిచేయాలి

**- సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం**

**హేమంతరావు**

**చింతకాని ప్రభాతవార్త ఫిబ్రవరి 9:**

సీపీఐ సీనియర్ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుడు నాగిలిగొండ గ్రామానికి చెందిన ఏపూరి సీతయ్య ధన్యజీవి అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు పేర్కొన్నారు. నాగిలిగొండ గ్రామానికి చెందిన ఏపూరి సీతయ్య దశదిన కర్మ సోమవారం నాగిలిగొండ గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా సీతయ్య చిత్రపటానికి భాగం హేమంతరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాగం మాట్లాడుతూ సీతయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో కొరియర్ గా పనిచేశారని, బ్రతికినంతకాలం ఎర్రజెండా ని ఎత్తుకొని పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశాడన్నారు. ఈ ప్రాంతంలో కమునిస్టు ఉద్యమం బలపడటానికి సీతయ్య పాత్ర ఎనలేనిదన్నారు. నేటి యువత సీతయ్య ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రజాసమస్యలపై పోరాటాలే సీతయ్యకు మనం ఇచ్చే ఘన నివాళులన్నారు. సీతయ్య ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.. నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు, ఏనుగు గాంధీ రావి శివరామకృష్ణ తోట రామాంజనేయులు, పావులూరి మల్లిఖార్జునరావు, కూచిపూడి రవి, పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శులు అబ్బూరి మహేష్, మార్గం శ్రీను జిల్లా కౌన్సిల్ సభ్యులు రాసాల మోహన్ రావు, చిన్నమండవ, బస్వాపురం, తిరుమలాపురం సర్పంచులు పర్చా రామచంద్రరావు, ఆవుల నర్సింహారావు, చాపలమడుగు వీరబాబు, సిపిఐ నాయకులు పదిమల వెంకటనర్సయ్య, కొల్లి రవికుమార్, తాళ్లూరి యాదగిరి, గుండ్ల బేబిరాణి, నాగిలిగొండ శాఖ కార్యదర్శి చాట్ల రమేష్, బాబు, ముఖర్జీ, షేక్ హుస్సేన్, ఏపూరి నర్సయ్య బస్వాపురం ఉపసర్పంచ్ చంద్రకాని నర్సింహారావు తదితరులు నివాళులర్పించారు.



# మునిసిపల్ ఎన్నికల సందర్భంగా సిబ్బందికి వేతనంతో కూడిన సెలవు

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:**



మునిసిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లాలోని మునిసిపాలిటీల పరిధిలో పని చేసే ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, వాణిజ్య సంస్థ, దుకాణం, వ్యాపార సంస్థలలో పనిచేసే కార్మికులకు ఈ నెల 11 (పోలింగ్ రోజున) వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11న పోలింగ్ జరిగే ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి మునిసిపల్ పరిధి ప్రాంతాల్లో పోలింగ్ కోసం ఉపయోగిస్తున్న కార్యాలయ, విద్యా సంస్థల భవనంలో ఉన్న సిబ్బందికి, విద్యార్థులకు ఎన్నికల ముందు రోజు ఫిబ్రవరి 10న లోకల్ హాలిడే, ఎన్నికల రోజున ఎన్నికలు జరిగే ప్రాంతాలలో స్థానికంగా సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. దుకాణ, వాణిజ్య సంస్థల యజమానులకు, వ్యాపార సంస్థల యజమానులు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మునిసిపల్ ఎన్నికల సందర్భంగా తమ దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేయుచున్న కార్మికులకు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులకు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




# రెండో వార్డులో "కటకం" జోరు.. హ్యాట్రిక్ విజయం ఖాయం!

- అభివృద్ధే నా ఆయుధం.. ప్రజలే నా బలం: బిఆర్ఎస్ అభ్యర్థి పద్మావతి
- ధీమాముగిసిన ఆఖరి రోజు ప్రచారం..
- వార్డు అంతటా గులాబీ రెపరెపలు

**ఇల్లందు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**
ఇల్లందు మున్సిపాలిటీ రాజకీయాల్లో రెండో వార్డు పోరు ఆసక్తికరంగా మారింది. బిఆర్ఎస్ అభ్యర్థి కటకం పద్మావతి సోమవారం నిర్వహించిన ఆఖరి రోజు ప్రచారం వార్డులో పండుగ వాతావరణాన్ని తలపించింది. గత పదేళ్లుగా కౌన్సిలర్‌గా వార్డు ముఖచిత్రాన్ని మార్చేసిన పద్మావతికి, ఓటర్లు బ్రహ్మరథం పడుతున్నారు. ఈసారి ఆమె గెలుపు కేవలం లాంఛనమేనని, భారీ మెజార్టీ దిశగా అడుగులు వేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**- వార్డు ప్రజల తీర్పు.. పద్మావతికే మా మద్దతు!**

వార్డులో ఎక్కడ చూసినా "మా ఓటు పద్మావతికే" అనే నినాదం మార్మోగుతోంది. రెండు పర్యాయాలు కౌన్సిలర్‌గా పనిచేసిన అనుభవం, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యలను పరిష్కరించే తత్వం ఆమెను తిరుగులేని నాయకురాలిగా నిలబెట్టాయి. "ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందుండే పద్మావతి గారే మాకు కావాలి" అని వార్డు వాసులు బాహాటంగానే మద్దతు తెలుపుతున్నారు.



**- అభివృద్ధికి పట్టం కట్టండి: కటకం పద్మావతి**

ప్రచార ముగింపు సభలో కటకం పద్మావతి మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అనుభవం , అభివృద్ధి పదేళ్ల కాలంలో వార్డులో మౌలిక సదుపాయాల కల్పన, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేశాను. ఓటమి భయంతో ప్రత్యర్థులు ఎన్ని కుట్రలు పన్నినా, తనను ఆశీర్వదించేందుకు వార్డు ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలు "ప్రజాపాలన" పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచిస్తోందని, వారి అబద్ధపు మాటలను నమ్మవద్దని ఓటర్లను కోరారు. "అధికారం ఉన్నా లేకున్నా ప్రజల మనిషిగా మీ మధ్యే ఉంటాను. గత పదేళ్ల నా సేవలను గుర్తించి, కారు గుర్తుపై ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రార్థిస్తున్నాను."

# కార్పొరేటర్‌గా "వేముల" గెలుపు తథ్యం...

- మరల బరిలో ఉన్న... ఆశీర్వదించండి...
- కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి : వేముల ప్రసాద్ బాబు...

**కొత్తగూడెం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** తాను పదవిలో ఉన్న కాలంలో





చేసిన అభివృద్ధి కార్యక్రమాలే తన గెలుపునకు నాంది అవుతాయని.. ప్రజాసేవే నా అంతిమ లక్ష్యం అంటూ నిస్వార్థ సేవకుడు వేముల ప్రసాద్ బాబు వేడుకుంటున్నారు. కార్పొరేషన్ ఎన్నికల బరిలో టిఆర్ఎస్ పార్టీ తరఫున 25వ డివిజన్ నుండి పోటీ చేస్తున్న ఆయన ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అభివృద్ధి అంటేనే వేముల.. వేముల అంటేనే అభివృద్ధి అని రూపాయి ఆశించకుండా 25వ డివిజన్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వేముల ప్రసాద్బాబు అన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు విస్తృతంగా ఇంటింటా తిరిగి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. డివిజన్ ప్రజల తాగునీటి ఎద్దడి నివారణ కోసం సొంత ఖర్చుతో నాలుగు బోర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎస్టీ హాస్టల్ నుండి రాజీవ్ పార్కు వరకు వీధిలైట్లు ఏర్పాటు చేశామని, డివిజన్లో ప్రజల సౌకర్యార్థం రూ.55 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేశానని, సొంత ఖర్చులతో మినరల్వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఉచితంగా ప్రజలకు మంచినీటిని అందిస్తామన్నారు. ఈనెల 11న జరిగే కార్పోరేషన్ ఎన్నికల్లో కారుగుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# చివరి రోజు "ఆకాంక్ష" విస్తృత ప్రచారం..

- కార్పొరేషన్ 11వ డివిజన్ సిపిఐ అభ్యర్థిగా పోటీ
- ప్రచారంలో దూసుకుపోతున్న ఎర్రజెండా



**కొత్తగూడెం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**
కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న 11 వ డివిజన్ అభ్యర్థిగా పడాల ఆకాంక్ష సిపిఐ పార్టీ బీఫామ్ దక్కించుకొని చివరి రోజు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 11వ డివిజన్లో నివాసం ఉంటున్న పడాల భవాని గారాలపట్టి ఈ ఆకాంక్ష గ్రాడ్యుయేషన్ కంప్లీట్ చేసిన ఆకాంక్ష సివిల్స్ కి ప్రిపేర్ అవుతూ తన తండ్రి పిలుపుమేరకు రాజకీయ అరంగేట్రం చేసారు. తన కుటుంబాన్ని నమ్మి స్థానిక శాసనసభ్యులు సాంబశివరావు టికెట్ కేటాయించడం



సంతోషకరమని, అదేవిధంగా పార్టీ నమ్మకాన్ని నిలబెట్టుకొని సిపిఐ జెండాని 11వ డివిజన్లో ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. చివరి రోజు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. డివిజన్ వ్యాప్తంగా తనకు వస్తున్న ఆదరణ చూసి గెలుపు ఎంతో దూరం లేదని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ సిపిఐ కంకి కొడవలు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రార్థించారు.

# ప్రజల అభిమానాన్ని చేరుకుంటున్న కూరపాటి

- ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న సిపిఐ అభ్యర్థి..
- ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** కొత్తగూడెం కార్పొరేషన్ 14వ డివిజన్ నుంచి సిపిఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కూరపాటి సుధాకర్ రాజు ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. సోమవారం చివరి రోజు జరిగిన



ప్రచారంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని ప్రచారం చేసారు. కార్పోరేషన్ వ్యాప్తంగా సిపిఐ అభ్యర్థులు పోటీలో ఉన్నారని, సిపిఐ అభ్యర్థులను గెలిపించుకుందామని చెప్పారు. రాబోయే రోజుల్లో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రజల ఆర్థిక స్థితిగతుల్లో మార్పులు చోటు చేసుకుంటాయని, పారిశ్రామిక, విద్య, వైద్యరంగాలు మరింత అభివృద్ధి సాధిస్తాయని చెప్పారు. డివిజన్ పరిధిలోని రామవరం ఎస్సీబీ నగర్ లో ఎమ్మెల్యే తో కలిసి కూరపాటి ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం చేశారు. వార్డు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశామని, నిధులు సరిపడా లేకపోయినా తమ సొంత ఖర్చులతో అభివృద్ధి చేసి చూపించమని ఈసారి కార్పొరేషన్ ఎన్నికల బరిలో ఉన్నానని, కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అభివృద్ధిలో ఘనపాటిగా పేరుపొందిన కూరపాటికి ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుంది.

# ఏకతాటిపై డివిజన్ ఓటర్లు

- బెదిరింపుల కాలం చెల్లింది: ఎంపీ రామసహాయం
- ఎంపీ హామీలతో కార్యకర్తలలో ఉత్సాహం
- కేకేను అత్యంత మెజార్టీతో గెలిపించాలని పిలుపు

**కొత్తగూడెం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**





11 వ తేదీ బుధవారం జరగబోయే కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లా ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఏరియాలో కార్నర్ మీటింగ్లతో కార్యకర్తలను ఆకట్టుకున్నారు. ఏ పవర్ హౌస్ బస్తిలో జరిగిన కార్నర్ మీటింగ్లో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతూ కాంగ్రెస్ తరపున 25వ డివిజన్ అభ్యర్థి కేకే శ్రీను గెలిపిస్తే రాబోయే రెండు నెలల్లో ఏ పవర్ హౌస్ ఫస్ట్, దో నెంబర్ బస్తి అదేవిధంగా బెర్లిఫిట్, సన్యాసి బస్తి నందు ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను ఎంపీ నిధుల నుండి విడుదల చేసి అవసరం ఉన్నచోట బోర్లు ఏర్పాటు చేస్తానని బస్తీ వాసులకు వాగ్దానం చేశారు. అంతేకాకుండా ప్రజలను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ బెదిరింపుల కాలం చెల్లిందని ఇప్పుడు ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం మనకు అండగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రివర్యులు ఉన్నారని అభివృద్ధికి ఎటువంటి డోకా లేదని, ప్రజలు ఏది అడిగినా కాదనకుండా అన్ని పనులు సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. ఏప్రిల్ లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఎటువంటి తారతమ్య లేకుండా అర్హులందరికీ అందేలా స్వయంగా తానే చూస్తానని వివరించారు. 25వ డివిజన్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కేకే శ్రీను కు అస్త్రం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవి ప్రసన్న, ఊకంటి గోపాలరావు, మాజీ కౌన్సిలర్లు కొక్కిలిగడ్డ రామకృష్ణ, రాంబాబు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# 13వ డివిజన్లో కాంగ్రెస్ దే గెలుపు...

- జనాదరణ పొందుతున్న మిరియాల అనూష
- మంత్రుల ఆశీస్సులతో గెలుపు దిశగా పయనం...

**కొత్తగూడెం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో 13 డివిజన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మిరియాల అనూష గెలుపు ఖాయమంటూ ప్రతి ఒక్కరు చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ అందుకున్న ఆమె అందరి అంచనాలను తలదన్ని గెలుపు దిశగా పయనిస్తున్నారు. విద్యావంతురాలైన అనూష తమ డివిజన్ కు వన్నె తెస్తుందని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. తన కుటుంబాన్ని నమ్మి టికెట్ కేటాయించినందుకు జిల్లా అధ్యక్షురాలతో పాటు



మంత్రులకు ఎంపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ తన కుటుంబం మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని గెలిచిన తర్వాత 13వ విషయంలో భేదాలు లేకుండా అందరికీ అందుబాటులో ఉంటూ సేవలు అందించగలరని తెలిపారు. 13వ డివిజన్ ప్రజలు హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో తనను గెలిపించాలని పేరుపేరునా ప్రార్థించారు.

# ప్రతి వార్డుకి కోటి నిధులు...

**- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి...**

**- కల్లూరు మున్సిపల్ ఎన్నికల రోడ్ షోలో మంత్రి తుమ్మల...**

**సత్తుపల్లి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :**



ఈనెల 11వ తారీఖున జరగనున్న కల్లూరు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 20 వార్డు అభ్యర్థులను గెలిపించాలని ప్రతి వార్డు అభివృద్ధికి ప్రభుత్వం కోటి రూపాయలు నిధులు మంజూరు చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పేర్కొన్నారు. కల్లూరు పట్టణంలో సోమవారం మున్సిపల్ ఎన్నికల ప్రచార ముగింపు రోజైన సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్, పొంగులేటి ప్రసాద్ రెడ్డి ల ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పాల్గొనగా ఈ ర్యాలీ కృష్ణ మ్యాంగో మార్కెట్ నుంచి డీఎస్పీ ఫంక్షన్ హాల్ వరకు ప్రధాన రహదారి గుండా మోటర్ సైకిళ్లతో భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తూ ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సైతం స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించిందని అన్నారు. రేపు జరిగే కల్లూరు మున్సిపాలిటీలోని



సైతం 20 వార్డులలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు నూటికి నూరు శాతం విజయం సాధించాలని ప్రతి వార్డుకిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి రూపాయలు చొప్పున నిధులు మంజూరుచేస్తారని హామీ ఇచ్చారని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన వచ్చిన రెండేళ్లలో గతంలో ఏ ప్రభుత్వాలుచేయలేనటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని మంత్రి అన్నారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని మీరు ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ప్రజలను మంత్రి తుమ్మల కోరారు. సత్తుపల్లి నియోజకవర్గంలో గత పదేళ్లలో జరగని అభివృద్ధి ఈ రెండేళ్ల పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులైన బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర రావుల సహాయ సహకారాలతో 1500 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద అన్నారు. ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు సైతం అన్ని దశలవారీగా ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని, పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చాలనినియోజకవర్గానికి 3500 ఇల్లు మంజూరు చేసామని, పేదవాడికి తెల్ల రేషన్ కార్డు ఇచ్చి సన్న రేషన్ బియ్యం అమలు చేస్తున్నా ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని ఎమ్మెల్యే అన్నారు. అర్హులైన పేదలందరికీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను మెజార్టీ ఓట్లతో గెలిపించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్, పొంగులేటి ప్రసాద రెడ్లు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రామచంద్రరావు ఏఎంసీ చైర్మన్ నీరజ చౌదరి, మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. ఐదేళ్లు మీ ఇంటి మనిషినై సేవ చేసుకుంటా..

**- ఈ సర్కారు మనదే.. శీనన్న మనకు అండదండగా నిలిచాడు..**

**- మీరు నాకు వేసే ఓటు.. మన వార్డు అభివృద్ధికి తొలి మెట్టు..**

**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్:**

మీరు ఒక్క సారి ఓటేసి ఆదరిస్తే మీకు, మన వార్డుకి మరో ఐదేళ్ల పాటు సేవ చేసుకునే అదృష్టం కోసం అభ్యర్థిస్తున్నా.. అంటూ ఏదు లాపురం మున్సిపాలిటీలోని 23వ డివిజన్ నుండి కాంగ్రెస్పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోకబత్తిన అనిత విస్తృతంగా వార్డు పరిధిలో ని అన్ని ప్రాంతాలలో ప్రచారం నిర్వహిస్తుంది. మంత్రి పొంగులేటి శీనన్న అండతో తాను రాజకీయాలలోకి వచ్చానని ప్రజా సొమ్ము పై ఆధారపడాల్సిన అవసరం తనకు లేదన్నారు. గత పది రోజుల నుండి డివిజన్ పరిధిలోని సత్యనారాయణపురం, ఇందిరమ్మ కాలనీ, రాజీవ్ నగర్,సాయి నగర్, రాఘవేంద్ర నగర్ లలో అనిత ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల ఆదరావిమానాలను చూరగుంటుంది. ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. ....సత్యనారాయణపురం ప్రధాన రోడ్డు ను డబల్ రోడ్డు గా మార్చి సిసి రోడ్డు నిర్మాణం చేయిస్తాను..... సంచార జాతులుగా ఉన్న జంగాల కాలనీవాసులకు ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను...... రాజీవ్ నగర్,రాఘవేంద్ర నగర్ లలో సిసి రోడ్లు డ్రాండ్లు నిర్మించి అనునిత్యం శుభ్రం చేయిస్తానని హామీ ఇస్తున్నాను.. ....ఇందిరమ్మ కాలనీలో ఉన్న ప్రతి ఇంటిని క్రమబద్ధీకరించే బాధ్యత తీసుకుంటాను.. అదేవిధంగా ఇంటి యజమాని పేరు మీదనే ఇంటి నెంబర్ ఉండే విధంగా తాను కృషి చేస్తానని మీ అందరికీ హామీ ఇస్తున్నాను..ఈ విషయాన్ని ఇప్పటికే మంత్రి పొంగులేటి దృష్టికి కూడా తీసుకువెళ్లాను.. ....ఇందిరమ్మ కాలనీలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటుకు ప్రత్యేక కృషి చేస్తాను. ....సీసీ రోడ్లు లేకుండా ఉన్న మట్టి రోడ్లన్నింటినీ సిసి రోడ్లుగా నిర్మాణం చేయడంతో పాటు అన్ని సిసి రోడ్లకు డ్రైన్లను నిర్మించేందుకు ప్రత్యేక కృషి చేస్తాను... ఇంటింటికీ తిరుగుతూ సమస్యలు రాసుకుంటున్నా.. నా పుస్తకంలో రాసుకున్న మన వార్డు ప్రతి సమస్య నా ఇంటి సమస్యలా భావిస్తున్న..



అన్ని ఇబ్బందుల పరిష్కారానికి నాదే బాధ్యత.. మన ఊరిలో ఉన్న ప్రతి అవ్వకు చెబుతున్న.. ప్రతి తాతకు మాటిస్తున్నా.. అక్కా, చెల్లెళ్లు, అన్నదమ్ములందరికీ వాగ్దానం చేస్తున్న.. ఇక మీదట మన వార్డు ని అద్దంలా తీర్చిదిద్దే బాధ్యత నాది.. మీ ఇంటి చుట్టు పక్కల ఉన్న అన్ని ఇబ్బందులను నా భుజాన వేసుకుని పరిష్కరిస్తా అని అనిత చెబుతూప్రచారం చేస్తున్నారు.. ఇచ్చిన ప్రతి హామీని నా ఇంటి సమస్యలా భావించి నెరవేరుస్తా.. రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది.. లోకల్ లో మనల్ని కంటికి రెప్పలా కాపాడుకునే పులి బిడ్డ పొంగులేటి శ్రీనన్న మన వెంటే ఉన్నాడు.. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి.. మీ ఇంటికి పెద్ద బిడ్డ లా మీ ఇంటికి కావలి నిలుచుంటా.. ఈ ఐదేళ్ల పాటు మీకు సేవకుడిలా మారి నా జన్మ సార్థకం చేసుకుంటా అని అనిత ప్రజలను వేడుకుంటుంది.. ఇందుకోసం మీ అమూల్యమైన ఆశీర్వాదం నాకు కావాలి.. మీ విలువైన ఓటుతో నన్ను దీవిస్తే మీకు, ఈ ప్రభుత్వానికి వారధిలా నిలుచుని నా భుజ స్కందాలపై వేసుకుంటా.! అంటూ అనిత ప్రచారం లో దూసుక వెళుతుంది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టి కొమ్ము శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు కాంగ్రెస్ నాయకుడు టిసిబి రెడ్డి రంజిత్ నాయక్ వెంకటరాములు ,శ్రీనివాస్తదితరులు పాల్గొన్నారు.

# "కాంపెల్లి" గెలుపు నల్లేరుపై నడకే...

**- 8వ డివిజన్‌లో చివరి రోజు ఇంటింటి ప్రచారం...**

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 8వ డివిజన్ కార్పొరేటర్ పదవికి బిఆర్ఎస్ అభ్యర్థిగా కాంపెల్లి సంధ్య ప్రభావవంతమైన పోటీ చేస్తున్నారు. ప్రజా సేవా రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన నేతగా తన భర్త కనకేష్ పటేల్ ప్రత్యేక గుర్తింపు ఉంది. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న కనకేష్ పటేల్ పై ఉన్న అభిమానంతో సంధ్య గెలుపు ఖాయమంటూ పలువురు చెప్తున్నారు. తన బహుముఖ అనుభవంతో 8వ



డివిజన్ ప్రజలకు సమర్థవంతమైన, బాధ్యతాయుతమైన ప్రాతినిధ్యం అందించేందుకు సిద్ధంగా ఉన్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. చివరి రోజు దంపతులిద్దరూ విస్తృతంగా ప్రచారం చేసారు.

# ఇల్లందు ప్రగతి బాధ్యత నాదే..

**- రాజీ పడే ప్రసక్తే లేదు!**

**- 23వ వార్డులో కొండపల్లి సరితను భారీ మెజార్టీతో గెలిపించండి**

**- అధికారంలో మన ప్రభుత్వం ఉంది..**

**- అభివృద్ధి మన చేతుల్లో ఉంది**

**- ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**ఇల్లందు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో అధికారంలో ఉన్నది మన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్నది నేను.. అభివృద్ధి చేసే బాధ్యత నాది. ఇల్లందు మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో రాజీ పడే ప్రసక్తే లేదు అని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం 23వ వార్డులో నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు అభ్యర్థిని కొండపల్లి సరిత తరపున ఆయన ప్రచారాన్ని హోరెత్తించారు.

**- సరిత గెలుపు వార్డు అభివృద్ధికి మలుపు**

23వ వార్డు అభ్యర్థిని కొండపల్లి సరితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ, కీలక హామీలు ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు సరితను గెలిపిస్తే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు ఇప్పించే బాధ్యత నాది. పూసపల్లి ఓసి లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. వార్డులో క్రీడా స్థలం ఏర్పాటుతో పాటు, దేవాలయాల అభివృద్ధి, పూజారుల నియామకానికి చర్యలు తీసుకుంటాం.

**- ప్రతిపక్షాల మాయమాటలు నమ్మొద్దు**

బిఆర్ఎస్, సిపిఐ, స్వతంత్ర అభ్యర్థులపై ఎమ్మెల్యే నిప్పులు చెరిగారు. అధికారంలో లేని వారు ఇచ్చే హామీలకు విలువేది? వారికి సొంత ఫ్యాక్టరీలు ఉన్నాయా?" అని ప్రశ్నించారు. ఓటుకు 5 వేలు, 6 వేలు ఇస్తామని వస్తే ఆ డబ్బులు తీసుకోండి కానీ, ఓటు మాత్రం అభివృద్ధి చేసే చేతి గుర్తుకే వేయండి. అధికారంలో లేని వ్యక్తులను నమ్మి మోసపోతే తర్వాత గోస పడతారు అని ఓటర్లను హెచ్చరించారు.

**- సంక్షేమ పథకాలే కాంగ్రెస్ ఆయుధాలు**

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని చెబుతూ.. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను వివరించారు. ఏప్రిల్ నుంచి అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, ఈ ప్రక్రియ మరో మూడేళ్ల పాటు నిరంతరం కొనసాగుతుందని భరోసా ఇచ్చారు.

**- కమ్యూనిస్టుల వైఖరిపై ధ్వజం**

ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ.. 23వ వార్డు సిపిఐ అభ్యర్థి సారయ్యకు కేవలం కార్మిక సంబంధాలే తప్ప ప్రజలతో సంబంధం లేదని విమర్శించారు. ఎర్రజెండా పార్టీలు పేదల కోసం పోరాటాలు చేయడం మానేసి, వారిని అణగదొక్కాలని చూస్తున్నాయని ఆరోపించారు. రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, 100 పడకల ఆసుపత్రి వంటి పనులు త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. కొండపల్లి సరిత గెలుపు కోసం జైకొట్టారు. ఆలోచించి ఓటు వేయండి అంటూ ఎమ్మెల్యే కనకయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# వలస కూలీలు.. ఆకలి బతుకులు

- కూటికోసం.. కూలికోసం.. సరిహద్దులు దాటి పయనం
- చేసేందుకు పనుల్లేక పస్తులుంటున్న అభాగ్యులు
- మూటాముల్లె సర్దుకుని పిల్లాజెల్లాతో ఇంటి బాట
- గోస పడుతున్న మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్గఢ్ పేదలు

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 9:





ఈ ప్రపంచంలో ప్రతి ఒక్కరి శత్రువు ఆకలి...దాన్ని జయించి జానెడు పొట్ట నింపుకొనేందుకు సొంతూళ్లు వదిలి వలస బాట పడుతున్న వారెందరో ఉన్నారు. ఖకూటి కోసం.. కూలి కోసం.. పట్టణంలో బతుకుదామని తల్లి మాటలు చెవిని పెట్టక బయలుదేరిన బాటసారికి ఎంత కష్టం.. ఎంత కష్టం..ఖ అంటూ మహాకవి శ్రీశ్రీ ఏనాడో రాశారు. ఆయన రాసిన ఆ మాటలు సొంతూళ్లకు తిరుగు పయనమవుతున్న వలస కూలీల కన్నీటి గాథలను చూస్తే నిజమేననిపిస్తోంది. మహాకవి రాసిన ఆ పాటకు వలస కూలీల దయనీయ పరిస్థితులు అద్దం పడుతున్నాయి. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్గఢ్ రాష్ట్రాల్లో చేసేందుకు పనులు లేక అక్కడి ప్రజలు పలు ప్రాంతాల్లో ఆకలితో అలమటిస్తుంటారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో మూట, ముల్లె సర్దుకుని పిల్లజెల్లాతో పనుల కోసం వలసబాట పడుతున్నారు. వయసు మళ్ళిన వృద్ధులు కూడా ఆకలి మంటతో అందరితో పాటే పయనమై వస్తున్నారు. వలస కూలీలు మైళ్ళ కొద్ది ప్రయాణించి సరిహద్దులు దాటి తెలంగాణ రాష్ట్రంలోకి రావడం కొన్నేళ్లుగా సాగుతోంది. వీరందరికీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆతిథ్యమిస్తూ చేరదీస్తోంది. సరిహద్దు రాష్ట్రాల నుంచి వలస కూలీలు జిల్లాకు రావటం మిర్చి రైతాంగానికి మాత్రం ఊరట నిచ్చే విధంగా మారింది. అసలే కూలీల కొరతతో ఇబ్బందులు పడే రైతులకు కూడా వలస కూలీలు దగ్గర బంధువులుగా మారారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మిరప సాగు అత్యధిక విస్తీర్ణంలో రైతులు సాగు చేస్తుండటం సాంప్రదాయంగా కూడా మారింది. ఖమ్మం జిల్లాలోని ఏనుకూరు, కొణిజర్ల, బోనకల్లు, మధిర, కామేపల్లి పలు మండలాలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని టేకులపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్, చంద్రుగొండ, బూర్గంపాడు మండలాలతో పాటు గోదావరి పరివాహక ప్రాంతంలో రైతులు అత్యధిక విస్తీర్ణంలో మిర్చి పంటను సాగు చేయటం గత పాతికేళ్ల కాలానికి పైగా ఆనవాయితీగా మారింది. పంట సాగు విస్తీర్ణం పెరగటం, కాయలు కోతకు వచ్చే తరుణం అన్ని ప్రాంతాల్లో ఒకేసారి



రావడంతో కూలీల కొరత ఏర్పడుతోంది. సరిహద్దు రాష్ట్రాల నుంచి పనుల కోసం జిల్లాలోని పలు ప్రాంతాలకు వలస కూలీలు సీజన్లో తరలి వస్తుంటారు. ఒక్క జూలూరుపాడు మండలంలోనే ప్రతి ఏటా 3,000 మందికిపైగా వలస కూలీలు మిరప తోటల్లో పనిచేస్తుంటారు. కాయలు కోతకు వచ్చే తరుణంలో ఈ ప్రాంతాలకు వచ్చిన వలస కూలీలు దాదాపు నాలుగు నెలల పాటు తోటల్లోనే నివాసాలు ఏర్పాటు చేసుకుంటారు. రైతులు సైతం కూలీలు ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తారు. తెల్లవారుజాము నుంచే తోటల్లో పనులు మొదలుపెట్టి మసక చీకటి పడే వరకు కూలీలు పనిచేస్తుంటారు. ఇక్కడ చేతినిండా పని దొరకడంతో పాటు, పైసలు కూడగట్టుకునేందుకు అవకాశం ఉండడంతో పదేళ్లుగా ప్రతి ఏటా వలస కూలీల రాక పెరుగుతూ ఉంది. కరోనా వైరస్ వ్యాప్తి సమయంలో లాక్ డౌన్ కారణంగా వలస కూలీలను వారి సొంత రాష్ట్రాలకు పంపేందుకు యంత్రాంగానికి ఆ సమయంలో పెద్ద సమస్యగా మారింది. అంటే ఈ ప్రాంతంలో వలస కూలీల సంఖ్య ఏ స్థాయిలో ఉందో అప్పుడు అర్థమైంది. ఆ తర్వాత నుంచి కూడా కూలీలు ఈ ప్రాంతాలకు సీజన్లో పనులు కోసం వస్తూనే ఉన్నారు. ఈ ప్రాంత రైతాంగంతో సంబంధాలు ఏర్పడటంతో దూర ప్రాంతాల్లో ఉన్న వలస కూలీలు మిరపకాయల కోత తరుణానికి వస్తున్నారు. కానీ ఈ ఏడాది వాతావరణం మిరప తోటలకు అనుకూలించకపోవడంతో పంట పూర్తిగా దెబ్బతిన్నది. మిరప సాగు తొలినాళ్లలోనే భారీ వర్షాల కారణంగా తెగుళ్ల వ్యాప్తి అధికమైంది. మిరప నారు నాటిన నెల రోజుల వ్యవధిలోనే తెగుళ్లతో మొక్కలు చనిపోవడంతో రైతులను ఇబ్బందులకు గురిచేసింది. ఆ తర్వాత వైరస్ కారణంగా పలు ప్రాంతాల్లో మిరప తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కొంతమంది రైతులు తోటలను పూర్తిగా తొలగించి, ప్రత్యామ్నాయ పంటలను సాగు చేశారు. తెగుళ్ల కారణంగా పంటకు పెట్టుబడుల ఖర్చులు కూడా ఎక్కువయ్యాయి. మిరప తోటల్లో ప్రస్తుతం కాయలు కోత తరుణం వచ్చినా, సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. దీని కారణంగా సరిహద్దు రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కూలీలకు సరిపడా పని దొరకడం లేదు. పిల్లాజెల్లతో వచ్చిన కూలీలు గుడారాల్లోనే ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రత్యేకంగా కూలీలను తీసుకొచ్చిన రైతులు సైతం వారిని తిరిగి సొంతూళ్ళకు పంపిస్తున్నారు. చాలామంది వలస కూలీలు చేతిలో పైసలు లేక తినేందుకు సైతం ఇబ్బంది పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో వలస కూలీలు కొంతమంది వచ్చిన దారినే తిరుగు పయనం చేస్తున్న దయనీయ పరిస్థితులు కనిపిస్తున్నాయి.

# ఆహార భద్రత ప్రమాణాల అమలుపై కఠిన చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేయాలని, ప్రజలకు ఆరోగ్యకరమైన, నాణ్యమైన ఆహారం అందేలా అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. ఐ డి ఓ సి కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ నందు అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి ఆహార భద్రత, ఆరోగ్యకరమైన ఆహారాలపై సలహా కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాలోని హోటళ్లు, రెస్టారెంట్లు, ఆహార పదార్థాల విక్రయ కేంద్రాలు, తయారీ కేంద్రాలు తప్పనిసరిగా ఆహార భద్రత ప్రమాణాలను పాటించాలని స్పష్టం చేశారు. ప్రమాణాలు పాటించని హోటళ్లు, రెస్టారెంట్లు, దుకాణాల యజమానులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆహార భద్రత తనిఖీ అధికారులను ఆదేశించారు.ఆహార వ్యాపారం నిర్వహించే ప్రతి దుకాణదారుడికి అవసరమైన లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలని, సంబంధిత శిక్షణ కేంద్రాల ద్వారా వారికి ఆహార భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి నెల ఆసుపత్రుల్లో నమోదవుతున్న ఫుడ్ పాయిజన్ కేసులను గుర్తించి, వాటికి గల స్థానిక కారణాలను విశ్లేషించి తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని వైద్య శాఖ అధికారులకు ఆదేశించారు. ఎక్కువగా ఎలాంటి ఆహార పదార్థాల వల్ల ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయో పూర్తి వివరాలతో నివేదిక అందజేయాలని తెలిపారు.మొదటి దశలో జిల్లాలోని 5 అంగన్వాడీ కేంద్రాలు, 5 పాఠశాలలు, 5 ప్రభుత్వ/ప్రైవేట్ వసతి గృహాలను సందర్శించి, ఆహార భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆహార భద్రత అధికారులకు సూచించారు. కల్తీ ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయించే వారిపై ఎలాంటి ఉపశమనం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా రైతులు, వినియోగదారులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని, సేంద్రియ ఉత్పత్తులు, మిల్లెట్స్ ఆధారిత ఆహారాల వినియోగాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆహార పదార్థాల్లో రసాయనాల సాంద్రతను గుర్తించేందుకు చేపట్టాల్సిన పరీక్షల విధానాలపై అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.రాబోయే శ్రీరామనవమి పండుగను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసే స్టాల్స్, హోటళ్ల యజమానులకు ఆహార భద్రత ప్రమాణాలపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, ప్రైవేట్ వసతి గృహాలు, ఇతర ఆహారం తయారు చేసే కేంద్రాల్లో ఫుడ్ ఇన్స్పెక్టర్లు విస్తృతంగా నాణ్యత తనిఖీలు చేపట్టాలని తెలిపారు. అలాగే వివిధ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న ఆహార పదార్థాలు, వంటకు వినియోగిస్తున్న సరుకుల నాణ్యతను కూడా క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా ఆహార భద్రత అధికారి శరత్, జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, మధువరం ఫుడ్ సేఫ్టీ డిసిగ్నేటెడ్ అధికారి తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# విద్యార్థులు పట్టుదలతో చదవాలి

- సాహితీ విద్యార్థుల వీడ్కోలు
- సభలో జడ్జి చంద్రిక రెడ్డి

ఇల్లందు అర్బన్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :







ప్రతి విద్యార్థి రోల్ మోడల్ గా తయారవుతూ విజయాలు సాధించాలంటే దీక్ష పట్టుదలతో చదవాలని ఇల్లెందు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. స్థానిక సాహితీ జూనియర్ కళాశాలలో సోమవారం జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థుల వీడ్కోలు సభలో ఆమె మాట్లాడారు. ఇంటర్మీడియట్ విద్య ప్రతి విద్యార్థికి దిక్సూచి లాంటిదని, జీవితాలను సరి చేసుకోవలసిన సమయం కూడా ఇదేనన్నారు. కాబట్టి లక్ష్య సాధన తో చదవాలని ఆమె సూచించారు. విద్యార్థులు చెడు మార్గం వైపు వెళ్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని, జీవితంలో మాయని మచ్చలుగా మిగిలిపోయి ప్రభుత్వ ఉద్యోగాల్లో అనర్హులుగా మిగిలిపోతారని అన్నారు. కాబట్టి ప్రతి విద్యార్థి సత్ప్రవర్తనను అలవర్చుకొని తల్లిదండ్రులకు, చదువుతున్న కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చి ఆదర్శంగా నిలవాలని ఆమె కోరారు. సాహితీ జూనియర్ కళాశాలలో మంచి ఫ్యాకల్టీ ఉన్నదని, కఠోర శ్రమ చేస్తూ పరిగెత్తితే విజయం తమ వెనుకనే ఉంటుందని అన్నారు. అనంతరం కళాశాల యజమాన్యం తరఫున డైరెక్టర్ నాగిరెడ్డి, నిర్మల దంపతులు జడ్జిని శాలవాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్. రామలింగేశ్వరరావు, సాహితి డైరెక్టర్లు డాక్టర్ కె ఎస్ వి సుధాకర్, మాచినేని శ్రీనివాస్, ప్రిన్సిపల్ గుజ్జర్లపూడి రాంబాబు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా సీఎం కప్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్‌కు సన్నాహాలు పూర్తి

పాల్వంచ,ఫిబ్రవరి 09,ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సీఎం కప్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ ఈ నెల 10వ తేదీ ఉదయం 8 గంటలకు పాల్వంచ శ్రీనివాస కాలనీ గ్రౌండ్‌లో ప్రారంభం కానుందని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె.మహీధర్ తెలిపారు.ఈ పోటీలు మొత్తం 58 అంశాల్లో,ఐదు వయో విభాగాల్లో నిర్వహించబడతాయని ఆయన పేర్కొన్నారు.పోటీల్లో విజేతలకు మెరిట్ సర్టిఫికెట్లు,మెడల్స్ ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన అథ్లెట్లలో నుంచి 30 మందిని ఎంపిక చేసి,ఈ నెల 21వ తేదీ నుంచి హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్‌కు పంపించనున్నట్లు వెల్లడించారు.గత సంవత్సరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌లో జిల్లా 54 పాయింట్లు సాధించి మంచి పేరు తెచ్చుకుందని,అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం కూడా రాష్ట్రస్థాయిలో విజయం సాధించాలనే లక్ష్యంతో జిల్లా చీఫ్ కోచ్ నాగేంద్ర ఆధ్వర్యంలో కోచ్‌లు ఎర్రయ్య,గిరి మల్లికార్జున్ సహకారంతో అథ్లెట్లకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమాలు,పోటీల నిర్వహణకు జిల్లా క్రీడా అధికారి ఎం.పరంధామ రెడ్డి విశేష ప్రోత్సాహం అందిస్తున్నారని చెప్పారు.ఈ నెల 10వ తేదీన జరిగే పోటీలను ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో పీటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఈనెల 12న తలపెట్టిన సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి

**!! మాస్‌లైన్ నాయకులు అమర్లపూడి రాము పిలుపు**

దమ్మపేట, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):
ఈనెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా సెక్రటేరియేట్ సభ్యులు అమర్లపూడి రాము పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డా లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అమర్లపూడి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న



బిజెపి ప్రభుత్వం కార్మికులకు, రైతులకు, వ్యవసాయకార్మికులకు పేద ప్రజలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నదని, నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలని రైతులకు నష్టం చేసే విత్తన చట్టం రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలని, నూతనంగా తీసుకొనివచ్చిన ఉపాధి హామీ చట్టంను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇలా పలు డిమాండ్లతో చేపట్టనున్న సార్వత్రిక సమ్మెకు వామపక్ష పార్టీలు, సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, సిపిఐ మండల కార్యదర్శి సుంకిపాక ధర్మ, రైతుసంఘం జిల్లా నాయకులు పండూరి వీరబాబు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు. చెన్నుబోయిన బ్రహ్మయ్య, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు, రావుల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించిన సర్పంచ్

దమ్మపేట, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):
దమ్మపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు సోమవారం పలు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ క్రమంలో




పంచాయతీ పరిధిలోని కొత్తపేట 2, అర్బన్‌కాలనీ అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించిన సర్పంచ్ కేంద్రంలో రికార్డులు, హాజరౌతున్న పిల్లలు, పిల్లలకు పెడుతున్న పౌష్టిక ఆహారం, చిన్నారుల పురోగతి తదితర అంశాలపై ఆరా తీశారు. ఐసిడిఎస్ నిర్దేశించిన మెనూ ప్రకారం చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్, సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

## పేటలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

**!! ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):
ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్, సిపిఎం అభ్యర్థులనే గెలిపించండి అని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులలో విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, సిపిఎం పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను ఎమ్మెల్యే కోరారు. ప్రతి వార్డును



సందర్శించిన ఎమ్మెల్యే ఆయా వార్డుల ప్రధాన సెంటర్లలో కార్నర్ మీటింగులు నిర్వహిస్తూ ప్రజలతో నేరుగా మాట్లాడారు. కాంగ్రెస్



ప్రభుత్వం అమలు చేస్తున్న పేద సంక్షేమ పథకాలు మధ్యతరగతి కుటుంబాలకు అందుతున్న లబ్ధి గురించి వివరించారు. తాను చేసిన అభివృద్ధి పనులు మాటలకంటే పనుల రూపంలోనే ప్రజలకు కనిపించాలని తన ఆకాంక్షగా తెలిపారు. ఆర్భాటాలు గొప్పలకు తాను దూరమని ప్రజల నమ్మకమే తనకు బలమని పేర్కొన్నారు. అలాగే ప్రతిపక్షాలు చేసే అర్థరహిత విమర్శలకు కృంగిపోవడం గానీ అనవసరమైన ప్రశంసలకు పొంగిపోవడం గానీ తన స్వభావం కాదని స్పష్టం చేశారు. అశ్వారావుపేట భవిష్యత్తు అభివృద్ధి కోసం ప్రజాస్వామ్య శక్తులను బలపరచాలని ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్, సిపిఎం అభ్యర్థులను గెలిపించడమే సరైన నిర్ణయం అని ఎమ్మెల్యే జారె ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో పోటీలో ఉన్న 22 కౌన్సిల్ అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# ఓటు వేసి ఆశీర్వదించండి: కుమార్ రాజ

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):



అశ్వారావుపేట మున్సిపల్ కౌన్సిల్ 13వ వార్డులో పోటీ చేస్తున్న తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని బిజెపి పార్టీ నుండి పోటీ చేస్తున్న రావికింద కుమార్ రాజ ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కమలం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి మన వార్డు భవిష్యత్ మార్చాలని ఆయన కోరారు

# పది విద్యార్థులకు అల్పాహారం ప్రారంభం

దమ్మపేట, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):
మండల పరిధిలోని పట్వారి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారంను సోమవారం ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వము 10వ తరగతి విద్యార్థుల అల్పాహార కొరకు కొంత నగదు మంజూరి చేయగా మరి కొంత నగదుని గ్రామస్తుల సహకారంతో ఈ అల్పాహార కార్యక్రమంను హైస్కూల్ యాజమాన్యం ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, పట్వారిగూడెం సర్పంచ్ కూరం అర్జున్ రావు, వైస్ సర్పంచ్ బొల్లికొండ నాగేశ్వరరావు, పాఠశాల ఎపిసి కోటేశ్వరి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం, మాజీ ఎసఎంసి చైర్మన్ ఆర్ వెంకటేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు పాఠశాల హెచ్ఎం, సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# వ్యవసాయ విద్యార్థినికి బంగారు పతకాలు

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో




సోమవారం మెగా స్నాతకోత్సవం విశ్వవిద్యాలయంలో జరిగింది. ఈ స్నాతకోత్సవంలో వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థిని హాలావత్ చిన్నారి విద్య రంగం లో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించినందుకు రెండు బంగారు పతకాలు సాధించింది. సిహెచ్ కృష్ణమూర్తిరావు గోల్డ్ మెడల్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గోల్డ్ మెడల్‌ల ను విద్యార్థిని అందుకోగా అశ్వారావుపేట కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె. హేమంత కుమార్, బోధనా సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# బాధిత మహిళకు ఆర్థిక సహాయం

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):



మండల పరిధిలోని నందిపాడు గ్రామంలో అగ్నిప్రమాదానికి గురైన బాధిత మహిళకు వాసవి గ్రూప్ అశ్వారావుపేట తరపున ఆర్థిక సహాయం చేశారు. పేట ఆర్యవైశ్యులు, గ్రామస్థుల సహకారంతో సేకరించిన రూ.32వేల నగదును బాధిత కుటుంబానికి గ్రామ పెద్దల సమక్షంలో సోమవారం బాధిత కుటుంబ వైద్య అవసరాల నిమిత్తం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పేటలో పోలీస్ కవాతు

అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):
2వ సాధారణ అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల నేపధ్యంలో పట్టణంలో సోమవారం పోలీస్ కవాతు నిర్వహించారు. పట్టణ పురవీధుల్లో సిఐ నాగరాజు నేత త్వంలో ఫ్లాగ్‌మార్చ్ జరిపారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలను లోని కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎసఐ యయాతి రాజు, ఎసఐ అఖిల, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

### భాగ్యనగర్ తండా సర్పంచ్

కారేపల్లి ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)

గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ అన్నారు గ్రామపంచాయతీలో సోమవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీలను భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ ప్రారంభించారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. పంటలు లేని సమయంలో గ్రామంలోని ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండానిరోధించే పనులను ఎక్కడి ప్రజలు అక్కడే తమకు జీవనోపాధి కల్పించుకోవాలని సూచించారు., గ్రామంలోని పంట పొలాలను అభివృద్ధిలోకి తీసుకురావడం కోసం నాటి కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడం జరిగిందని, గుర్తు చేశారు. దీని ద్వారా ప్రతి కుటుంబానికి సంవత్సరంలో100 రోజులు ఉపాధిని కల్పించడమే కాకుండా తమ గ్రామంలోనే స్వేచ్ఛగా పనిచేసుకునే సౌకర్యాన్ని కల్పించిన ఘనత కాంగ్రెస్ దేని అన్నారు., అనేకమంది కూలీలు దీని ద్వారా ఉపాధి పొందుతూ జీవనం గడుపుతున్నారని,



అలాంటి పథకాన్ని రద్దు చేసే కార్యక్రమాలను నేటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూనుకుంటుందని, దీనిని అందరూ ఐక్యతతో వ్యతిరేకించాలని కోరారు, కొలతల ప్రకారం పనిచేసుకుంటే అందరికీ సరైన కూలి పడుతుందని చెప్పారు,. ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి, అనిల్ కుమార్, ఉపసర్పంచ్ భిక్కులాల్, వార్డ్ సభ్యులుగాంధీ, దేవి. సుమ, రాంచందర్ తదితరులు

## నాచారం శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి వారికి 12 కేజీల వెండి మకర తోర ణం అందజేత.

ఏన్కూరు, ఫిబ్రవరి 09, ప్రభాత వార్త :

మండల పరిధిలోని రేపల్లెవాడ..నాచారం గ్రామాల మధ్య వీరభద్ర స్వామి గు ట్టపై వెలసిన శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామికి ఖమ్మం పట్టణమునకు చెందిన నారాయణరెడ్డి..దంపతులు వెండి మకర తోరణాన్ని బహుకరించారు.సుమా రు12 కేజీల వెండితో తయారు చేసిన మకర



తోరణం సుమారు ప్రస్తుత మా ర్కెట్ ధర ప్రకారం 20 లక్షల రూపాయలు విలువ ఉంటుందని..ఖమ్మం జిల్లా లోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన దేవాలయాల్లో నాచారం శ్రీ అద్భుత వెంకటేశ్వ ర స్వామి దేవాలయం ఒకటి అని..ఎంతో మహిమ గల స్వామి వారి మీద ఉ న్న భక్తితో నారాయణరెడ్డి దంపతులు స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం..వెంకటేశ్వర స్వామి వారికి అందజేయడంతో ఆలయ అర్చకులు శ్రీనివాసా ఆచార్యులు స్వామి వారికి అలంకరించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ అర్చకులు, శ్రీనివాసా ఆచార్యులు,మకర తోరణం దాత,నా రా యణరెడ్డి, దంపతులు బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

వైరా టౌన్ ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)

మునిసిపల్ ఎన్నికలలో భాగంగా వైరా ఎన్నికల డిస్ట్రిబ్యూషన్/రిసెప్షన్ సెంటర్ అయిన నియోజకవర్గ స్థాయి రైతు శిక్షణ కేంద్రం ను సోమవారం అడిషనల్ కలెక్టర్ కుమారి. శ్రీజ, ఐఏఎస్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.



## వేద పాఠశాలలో గ్రాస్ అందజేత

వైరా టౌన్ ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కొమిరిశెట్టి శ్రీధర్ మనవడు యక్షి త్ సౌర్య పుట్టినరోజు సందర్భంగా వేద పాఠశాలలో ఉన్న



గోశాలకు సోమవారం గ్రాస్ అందించారు. అనంతరం కొమిరిశెట్టి శ్రీధర్ దంపతులు గోశాలలో గోపూజ నిర్వహించారు. అనంతరం వేద పండితులు దుర్భాకుల కుమార శర్మ వేదమంత్రోచ్ఛరణతో ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు, సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, కోశాధికారి గద్దె నీరజ, కన్యధారి హనుమాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూరు మండల కేంద్రంలో దోమల నియంత్రణకు థర్మల్ ఫాగింగ్.

ఏన్కూరు, ఫిబ్రవరి 09, ప్రభాత వార్త :

మండల కేంద్రంలో దోమల నియంత్రణ చర్యల్లో భాగంగా..రాత్రి థర్మల్ ఫాగిం గ్ యంత్రం ద్వారా పొగ పిచికారి కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ



ఆధ్వర్యం లో నిర్వహించారు.ప్రజలకు దోమల వలన వ్యాపించే మలేరియా..డెంగ్యూ.. టైఫాయిడ్..వైరల్ ఫీవర్..వంటి వ్యాధులను అరికట్టాలను ఉద్దేశంతో గ్రామం లోని అన్ని వీధుల్లో ఫాగింగ్ చేపట్టినట్లు ఏన్కూరు గ్రామపంచాయతీ సెక్రటరీ ధారావతు కృష్ణ అన్నారు.ప్రజారోగ్య పరిరక్షణే లక్ష ్యంగా ఈ కార్యక్రమాన్ని అ మలు చేస్తున్నామని..ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ధారావతు కృష్ణ తెలిపారు.మండల కేంద్రంలో దో మల నివారణకు చర్యలు చేపట్టడంతో గ్రామపంచాయతీ సెక్రటరీ దారావతు కృష్ణను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## శివాలయ స్థలానికి హద్దులు గుర్తించాలి ప్రజావాణిలో వినతి

కారేపల్లి,ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)

సింగరేణిమండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ లింగం బంజరలో గల పురాతన శివాలయానికి సంబంధించిన స్థలానికి హద్దులు గుర్తించాలని కోరుతూ లింగం బంజర గ్రామస్తులు సోమవారం ప్రజావాణిలో మండల తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అధికారిక రికార్డుల ప్రకారం శివాలయానికి 3.08 ఎకరాల భూమి ఉన్నట్లు వినతి పత్రంలో పేర్కొన్నారు.ప్రస్తుతం శివాలయం 10 గుంటలలోనే ఉందని మిగతా స్థలానికి సర్వే నిర్వహించి హద్దులు నిర్వహించాలని అధికారులను కోరారు. విశ్వనాథపల్లి రెవిన్యూలో గల సర్వేనెంబర్ 362/10లోని 11.33 ఎకరాలలో శివాలయం భూమి ఉందని వారు చెప్పారు. కాబట్టి అధికారులు త్వరితగతిన సర్వే చేసి శివాలయ భూమికి హద్దులు గుర్తించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో లింగంబంజర గ్రామస్తులు పురం అంజయ్య, బడుగుల శ్రీను, మొగిలిచర్ల రాంబాబు, పురం రామరాజు తదితరులు ఉన్నారు.






## సాగర్ నీళ్లు అందక ఎండుతున్న పంటలు..

### కొణిజర్ల మండలంలో సాగునీళ్ల కోసం రోడ్డెక్కిన రైతులు

కొణిజర్ల ఫిబ్రవరి 09 (ప్రభాత వార్త :

మండల పరిధిలో సాగర్ ఆయకట్టు కింద రైతులు వేసిన పంటలకు సాగర్ జలాలు పూర్తి స్థాయిలో అందక పంటలు ఎండిపోతున్నాయనే ఆందోళనతో రైతులు సోమవారం నాడు రోడ్డెక్కి నిరసన ధర్నా



చేసినారు. మండల పరిధిలో గల గొబ్బగుర్తి, రాంపురం, అంజనాపురం, తదితరులు గ్రామాల రైతులు వేసిన పంటలకు సాగర్ నీళ్ల అందక ఎండుతున్నాయనే కారణంతో పల్లిపాడు ఏనుకూరు రహదారిపై బైఠాయించి నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తాము సాగర్ ఆయకట్టు కింద వేసిన మొక్కజొన్న, వారి పంటలు వేసి సాగు చేస్తూ అవి చివరి దశకు వచ్చే సరికి, ప్రభుత్వం సాగర్ జలాలకు వారబందీ విధానాన్ని అమలు చేయడంతో చివరి ఆయకట్టు రైతులకు సాగర్ నీళ్ల అందే పరిస్థితి కరువై పంటలు ఎండిపోతున్నాయని, అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవడంలేదని, చేసేది లేక రోడ్డెక్కి నిరసన చేపట్టే దుస్థితి దాపరించిందని వాపోతూ.. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి సాగర్ జలాలు వార బందీ విధానాన్ని ఎత్తివేసి రైతులకు పూర్తి స్థాయిలో సాగు నీళ్ల అందేలా చూడాలని కోరినారు.

## వాణి వివేకానంద విద్యాలయంలో ఘనంగా వీడ్కోలు పార్టీ

వైరా టౌన్ ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)

వైరా వాణి వివేకానంద విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరరావు మరియు ప్రిన్సిపల్ వాణి మాట్లాడుతూ, మన పాఠశాల ప్రారంభించిన 20 సంవత్సరాలు కాలం నుండి పదవ తరగతి విద్యార్థులు అద్భుతమైన ఉత్తీర్ణత సాధించారని. అలాగే ఈ సంవత్సరం కూడా మంచి ఉత్తీర్ణత సాధించి మన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వీడ్కోలు పార్టీ అంటే ఈ పాఠశాల వదిలి వెళ్లిపోవడం కాదని మీ జ్ఞాపకాలు మీరు మాపై చూపించి నటువంటి గౌరవ మర్యాదలు ఎల్లప్పుడూ మాతోనే ఉంటాయని. పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు అలాగే వీడ్కోలు పార్టీని ఏర్పాటు చేసిన తొమ్మిదవ తరగతి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గాయని బేగం, కొరియోగ్రాఫర్స్ ఆర్కె, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## 12న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

**- సిపిఐ (ఎమ్ ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి**

**సత్తుపల్లి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే సమ్మెను విజయవంతంచేయాలనిసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావుపిలుపునిచ్చారు. స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతాంగాన్ని విచ్చిన్నాం చేయడం కోసం తీవ్రమైన ప్రయత్నాలు జరుగుతుందని దాంట్లోభాగంగానేరైతాంగానికి నష్టం చేసే విధంగా నల్ల చట్టాలను తేవటం కోసం, విద్యుత్ సవరణ బిల్లును తేవడం కోసం మోదీ ప్రభుత్వం తీవ్రమైన కృష జరుపుతున్నారని వారు అన్నారు. బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని విద్యుత్ 2025 బివిజి రామ్ జి చట్టం విత్తన




సవరణ బిల్లును. ఎల్ఐసి లో 100 విదేశీ పెట్టుబడులు అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని గోకినేపల్లి డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఒగ్గు నాగిరెడ్డి బీరెల్లి లాజర్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సారా కిషోర్, గంట శ్రీను, నాయకులు తాటిరాజు, నెక్కొండ అలివేలు దుంపరాగవులు, తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రి తీరునాళ్ళ ఏర్పాట్లపై సబ్ కలెక్టర్ సమీక్ష

**పెనుబల్లి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:**

ఈ నెల 15న మండల పరిధి లోని నీలాద్రి లో జరగనున్న శివరాత్రి తిరునాళ్ళపై సోమవారం ఆలయ ప్రాంగణం లో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి, ఇతర జిల్లాల నుండి భక్తులు భారీ సంఖ్య లో హాజరు అవుతారని భక్తుల కు కల్పించే సౌకర్యాలు, మంచినీళ్లు, బస్సులు, రవాణా, వాహనాలు పార్కింగ్, విఐపి లకు ఏర్పాట్లు పోలీస్ బందోబస్త్ వంటి విషయాల పట్ల చర్చించారు. ఈ సమావేశం లో తహసీల్దార్ వీరభద్రయ్య



నాయక్, ఎంపీడీఓ అన్నపూర్ణ, ఆలయ ఈ ఓ ర జనికుమారి, నీలాద్రి చైర్మన్ నరసింహారావు, యస్ఐ వెంకటేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సీసీఐ పత్తి కొనుగోలు చివరి తేదీ ఫిబ్రవరి 20

**- గడువు లోపల సీసీఐకి పత్తి తీసుకొని రావాలి**

**- జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి వెల్లడి**

**ఖమ్మం గాంధీచౌక్ ప్రభాతవార్త ఫిబ్రవరి 9:**

ప్రస్తుత పత్తి పంట 2025 26 లో కనీస మద్దతు ధర కింద పత్తి కొనుగోలు చేయుటకు చివరి తేదీ ఫిబ్రవరి 20వ తారీకు గా సీసీఐ నిర్ణయించినట్లు ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సంవత్సరం పత్తి పండించిన రైతులలో ఇంకా ఎవరైనా ఉంటే ఫిబ్రవరి 20 తారీకు లోపులో తీసుకొని వచ్చి అమ్ముకోవాలని, తదనంతరం సి సి ఐ వారు పత్తిని కొనుగోలు చేయరని దయచేసి పత్తి రైతులు ఈ విషయాన్ని గమనించి నిర్ణీత కాలంలో పత్తిని విక్రయించు కోవాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి తెలియజేశారు..

## సాహసరత్న అవార్డు అందుకున్న కరుకు ప్రసాద్

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**

భద్రాచలం గోదావరి నదిలో స్నానాలు చేస్తూ ప్రమాదవశాత్తు మునిగిపోయే ఎందరో ప్రాణాలు కాపాడినందుకు గాను గజ ఈతగాడు, బోటు కరుకు ప్రసాద్ సాహస రత్న అవార్డుకు ఎంపికయ్యాడు. ఈ తరుణంలో హైదరాబాదులోని రవీంద్రభారతిలో సాహస రత్న అవార్డును నిర్వాహకులు అందజేశారు.



## ముగిసిన ఎన్నికల ప్రచారం

**- జిల్లాలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి అమలు**

**- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌ను దృష్టిలో ఉంచుకుని, ఎన్నికల ప్రచారం 09 022026 సాయంత్రం 5.00 గంటలతో పూర్తిగా ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్‌కు ముందు 48 గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్) అమలులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ మున్సిపాలిటీల చట్టం, 2019లోని సెక్షన్ 209 ప్రకారం, నిశ్శబ్ద వ్యవధి సమయంలో ఎవరూ కూడా ఎన్నికలతో సంబంధం ఉన్న ఎలాంటి బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రజలను ఉద్దేశించి ఎన్నికల ప్రచార ప్రసంగాలు చేయడం, సినిమా, టెలివిజన్, ఇతర ఎలక్ట్రానిక్ మాధ్యమాలు, మొబైల్ ఫోన్లు మరియు సోషల్ మీడియా ద్వారా ఎన్నికల ప్రచారం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. అలాగే రాజకీయపరమైన ఎస్ఎంఎస్‌లు, బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపడం లేదా ఇతర వినోద కార్యక్రమాల ద్వారా ప్రజలను ఆకర్షిస్తూ ఎన్నికల




ప్రచారం చేయడం చట్టవిరుద్ధమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. నిశ్శబ్ద వ్యవధి సమయంలో సోషల్ మీడియాలో ప్రసారం అయ్యే సందేశాలను నిశితంగా పర్యవేక్షి ంచనున్నట్లు తెలిపారు. నిశ్శబ్ద వ్యవధి నిబంధనలను ఉల్లంఘించినట్లయితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం జారీ చేసిన సూచనలు, ఆదేశాలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, ఎంసీసీ బృందాలు మరియు పోలీస్ అధికారులు పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, కళ్యాణ మండపాలు, హోటళ్లు, లాడ్జింగ్ కేంద్రాల్లో విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఒపీనియన్ పోల్స్, ఎగ్జిట్ పోల్స్ నిర్వహణ పూర్తిగా నిషేధమని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు మరియు ప్రజలు ఎన్నికల నిబంధనలను పాటిస్తూ పూర్తి స్థాయిలో సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కోరారు.

## మంగపేట పిహెచ్‌సిలో ఆరోగ్య కార్యకర్తలకు హెపటైటిస్‌బి టీకాలు

**ములకలపల్లి ఫిబ్రవరి 09 ప్రభాతవార్త :** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు ములకలపల్లి మండలం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఆరోగ్య కార్యకర్తలకు హెపటైటిస్ బి వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి సాయి కళ్యాణ్ మాట్లాడుతూ, ఆరోగ్య కార్యకర్తలు నిరంతరం రోగులకు ఇంజక్షన్లు ఇవ్వడం, ఇతర వైద్య సేవలు అందించడం వల్ల హెపటైటిస్‌బి



వంటి కాలేయ సంబంధిత వ్యాధులు సోకే ప్రమాదం అధికంగా ఉంటుందని తెలిపారు. అందుకే ముందస్తు రక్షణ చర్యగా ఈ టీకాలను అందజేస్తున్నట్లు వివరించారు. హెపటైటిస్‌బి వ్యాక్సిన్ మూడు డోసులుగా ఇవ్వాల్సి ఉండగా, నేడు ఇచ్చిన మొదటి డోస్‌ను జీరో డోస్‌గా పరిగణిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 1వ, 2వ ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్వైజర్లు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లతో కలిపి మొత్తం 27 మంది ఆరోగ్య సిబ్బంది టీకా తీసుకున్నారు.




## 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి..

**- సింగరేణి కార్మిక యూనియన్ల జేఏసీ పిలుపు...**

**సత్తుపల్లి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**



ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయా లనిసత్తుపల్లి ఏరియా సింగరేణి కార్మికులను సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ బృందం పిలుపు ఇచ్చింది. సత్తుపల్లి ఏరియాలో గల జేవియర్ ఓపెన్ కాస్ట్, కిష్టారం ఓసి, జేవిఆర్ఓసి సిహెచ్ పిల్లో సోమవారం ఉదయం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్లో నాలుగు లేబరు కోడ్ల వల్ల కార్మికు లోకానికి జరుగుతున్న నష్టాన్ని కార్మిక సంఘాల నేతలు వివరించారు.దేశ ఆర్థిక స్థిరత్వానికి అభివృద్ధికి దశాబ్దాలుగా దోహదపడుతున్న ప్రభుత్వ రంగ సంస్థలను అతి తక్కువ ధరకు విదేశీ కార్పొరేట్ సంస్థలకు స్వదేశీ పెట్టుబడిదారులు అయిన బడా కంపెనీలకు అమ్ముతూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను విచ్చిన్నం చేసేలా మోడీ సర్కారు గత కార్మిక 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడలు తీసుకువచ్చి కార్మిక రంగానికి తీవ్ర నష్టం చేకూర్చే మోడీ సర్కారు చర్యలను తీవ్రంగా ప్రతిఘటించాలని ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఏఐటీయూసీ తరఫున మిర్యాల రంగయ్య ఐ ఎన్ టి యు సి తరఫున త్యాగరాజన్ సిఐటియు తరఫున మందా నరసింహారావు ఐఎఫ్టియు తరఫున మీటింగ్లో పాల్గొని కార్మికలోకానికిపిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏరియా ఐ ఎన్ టి సి వైస్ ప్రెసిడెంట్ బి కోటేశ్వరరావు ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సుధాకర్, ఐఎన్టీయూసీ రీజినల్ జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్ ఐ ఎన్ టి యు సి జాయింట్ జనరల్ సెక్రటరీ క్రాంతి కుమార్, సెంట్రల్ సెక్రటరీ రావి నాగేశ్వరరావు ఏఐటీయూసీ బ్రాంచ్ నాయకులు దార భీమయ్య సూర్యప్రకాష్, సుధాకర్ , భరణి, కిషోర్, ప్రసాద్, ఐఎన్టియూసీ బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ సెక్రటరీలు రామారావు నాగేశ్వరరావు బాలాజీ ఐ ఎన్ టి యు సి నాయకులు, సిఐటియు బ్రాంచ్ నాయకులు సంపత్ కార్తీక్ ప్రకాష్ ఐఎఫ్టియు సిఐటియు నాయకులు పాల్గొనడం జరిగింది.

## అమెరికాతో భారతదేశం కుదిరించుకున్న వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలి

**తల్లాడ, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:**

అమెరికాతో భారతదేశం కుదిరించుకున్న వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్ మియా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం తల్లాడ పట్టణంలో ప్లే కార్డ్స్ తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లాల్ మియా పాల్గొని మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థకు అత్యంత ముఖ్యమైనటువంటి వ్యవసాయ రంగం వాటి ఉత్పత్తులు సరుకులు ఆహారం మొదలైనటువంటి వాటిపైన సుంకాలను తగ్గిస్తూ మిగిలిన ఉత్పత్తులపై తీవ్రమైన భారంపడే విధంగా అమెరికాతో భారతదేశం బిజెపి ప్రభుత్వం ఒప్పందం పుచ్చుకోవడాన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని అన్నారు. ఈ నిరసనకార్యక్రమంలో టి యు సి ఐ తల్లాడ బ్రాంచ్ కమిటీ నాయకులు రమణ, రాఘవ, నారాయణ, రామకృష్ణ, విష్ణు, ముత్తయ్య, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# నూతన సర్పంచ్ లు చెక్ పవర్ తో జర... జాగ్రత్త

<u>*నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*</u>
గ్రామ పంచాయతీ పాలకవర్గంలో సర్పంచ్, ఉప సర్పంచ్ లకు సంయుక్తంగా చెక్ పవర్ ఉంటుంది. గ్రామ పంచాయతీ అవసరాలు, అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేసే ప్రతి రూపాయికి ఇద్దరి ఆమోదం తప్పనిసరి. అయితే, సంతకాల విషయం లో ఏర్పడే రాజకీయ విభేదాలు, నిరక్ష ్యల్లో, తప్పిదాలు కొన్నిసార్లు వారి పదవులకే ముప్పుగా మారే అవకాశాలు ఉంటాయి. తస్మాత్.. జాగ్ర! ఎందుకంటే ఇటీవల నేలకొండపల్లి మండలం లోని ఓ గ్రామ. పంచాయతీ సర్పంచ్ ఒకరు ఒక పత్రంలో సెక్రెటరీ సంతకం పెట్టాల్సిన చోట సర్పంచ్ సంతకం పెట్టి బ్యాంకుకు పంపిస్తే సదరు బ్యాంకు వారు రిజెక్ట్ చేసినట్టు మండలం లోని అధికార వర్గాల్లో విత్రృతంగా ప్రచారం జరగటం గమనార్హం. గ్రామ పంచాయతీ పాలకవర్గాలకు జిల్లా కలెక్టర్‌కీలక అధికారాలు ఇచ్చారు.గ్రామాల్లో సర్పంచ్ చేపట్టే పనులకు ఉప సర్పంచ్ సంతకం ఇవ్వకపోతే నిధుల విడుదల నిలిచిపోతుంది. సర్పంచ్ పనులు, నిబంధనల ప్రకారమే ఉన్నప్పటికీ రాజకీయ కారణాలతో అభివృద్ధిని అడ్డుకున్నట్టు తేలితే ఉప సర్పంచ్ చెక్ పవర్ ను రద్దు చేయడమే కాకుండా పదవి నుంచి తొలగించే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉంటుంది. అలాగే,నిబంధనలు ఉల్లంఘిస్తే కూడా పదవి కోల్పోయే ప్రమాదం ఉంది. పంచాయతీ నిధులను వ్యక్తిగత అవసరాలకు వినియోగించినా, పనులు చేయకుండా బిల్లులు డ్రా చేసినా, అంచనాలకు మించి ఖర్చులు చూపించినా అవి నేరంగానే పరిగణిస్తారు. విచారణలో నిధుల దుర్వినియోగం నిర్ధారణైతే పంచాయతీరాజ్ చట్టంప్రకారం కలెక్టర్ సర్పంచ్, ఉప ఉపసర్పంచ్ లను పదవుల నుంచి తొలగించవచ్చు. అలాగే,సర్పంచ్, ఉప సర్పంచ్ సంతకాలను పరస్పరం నకిలీ చేసినా, అధికారులను మభ్యపెట్టి నిధులు పొందినా క్రిమినల్ కేసులు నమోదయ్యే అవకాశం ఉంది. పదవి కోల్పోవడమే కాకుండా జైలు శిక్ష కూడా పడే పరిస్థితి ఉంటుంది. గ్రామసభ తీర్మానాలను అతిక్రమించి నిధులు వినియోగానికి చెక్కుల పై సంతకాలు చేయడం అధికార దుర్వినియోగంగా భావిస్తారు. సర్పంచ్, ఉప సర్పంచ్ లపై ఫిర్యాదులు అందినప్పుడు కలెక్టర్ విచారణకు ఆదేశిస్తారు. సరైన వివరణ ఇవ్వకపోయినా, లెక్కల్లో తేడాలు తేలినా చెక్ పవర్ రద్దు చేయడం, పదవుల నుంచి తొలగించే అధికారం కలెక్టర్ కు ఉన్నట్లు అధికారులు స్పష్టం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ లు పంచాయతీరాజ్ చట్టం పట్ల అవగాహన కలిగి ఉండటం ఎంతో మంచిదని అధికారులు చెప్తున్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు జర...జాగ్రత్త...!



## నేలకొండపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థుల మార్క్ లను పరిశీలిస్తున్న ప్రత్యేక బృందం

### పదో తరగతి ఇంటర్నల్ మార్కుల తనిఖీలు

<u>*నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*</u>
పదో తరగతి విద్యార్థులకు ఇచ్చిన ఇంటర్నల్ మార్కుల నిర్ధారణ కు ప్రత్యేక బృందాలు పరిశీలన చేపట్టారు. సోమవారం మండలం లో రెండు బృందాలు గా తనిఖీలు చేపట్టారు. రాజేశ్వరపురం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు, మరో బృందం వెంకటయ్య ల



ఆధ్వర్యంలో పరిశీలన చేపట్టారు. ఇంటర్నల్ మార్కులు 20 విద్యార్థులకు ఆయా పాఠశాలలు ఉపాధ్యాయులు మార్కులు ఎలా వేశారని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. విద్యార్థుల రైటింగ్, రికార్డుల నిర్వహణ. స్లిప్ టెస్టులో విద్యార్థులకు వచ్చిన మార్కులు ఇతరత్రా అంశాలను పరిగణలోకి తీసుకుని వేసిన ఇంటర్నల్ మార్కులు వాస్తవమేనా అనే విషయాలను ప్రత్యేక బృందాలు పరిశీలించారు. విద్యార్థులకు ఇంటర్నల్ మార్పులు వేసే సమయంలో ఉపాధ్యాయులు తీసుకున్న విధానం వాటి వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తొలి రోజు ప్రతీ బృందం నాలుగు ఉన్నత పాఠశాలలో పరిశీలించారు. ఈ బృందాలను నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ,చలపతిరావు పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా ఎంఈఓ బి.చలపతిరావు మాట్లాడుతూ మండలం లో రెండు బృందాలు పరిశీలిస్తున్నట్లు చెప్పారు. మూడు రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. పరిశీలన అనంతరం ఇంటర్నల్ మార్కులను ఆన్లైన్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## తాజా మాజీ సర్పంచులకు ˘పంచాయితీ” పెట్టిన నిధులు

<u>*కారేపల్లి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*</u>
నిధులు విడుదల కాక గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులు నిలిచిపోయిన తరుణంలో ఇటీవల 15వ ఆర్థిక సంఘం సంబంధించి 23 24 సంవత్సరం నిధులు కొంత గ్రామపంచాయతీల ఖాతాలలో జమ కావడంతో ఆ నిధులకు సంబంధించి మండలంలో తాజా మాజీ సర్పంచులకు˘పంచాయితీ” పెట్టినట్లుగా తెలుస్తుంది. వివరాల్లోకెళ్తే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ నెలలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచులు తమ పదవి బాధ్యతలు చేపట్టి రెండు నెలలు దాటింది. అయితే ఇటీవల 15 ఫైనాన్స్ కు సంబంధించి జిల్లాకు 18 కోట్లు కేటాయించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆలస్యం కావడంతో.. ఇన్ని రోజులుగా ఈ 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయకుండా కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు విడుదల చేసింది. పంచాయతీల పదవీ కాలం పూర్తి అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించకపోవడంతో నిధుల విడుదలను కేంద్రం నిలిపివేసింది.కేంద్ర ప్రభుత్వ రూల్స్ ప్రకారం.. ప్రజల చేత ఎన్నికైన సర్పంచ్లు ఉంటేనే ఈ ఆర్థిక సంఘం నిధులను నేరుగా గ్రామ పంచాయతీ అకౌంట్లలోకి ట్రాన్స్ఫర్ చేస్తారు. ఈ నిధులను గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు వినియోగించాల్సి ఉంటుంది. గ్రామాల్లో మంచినీటి సరఫరా, పారిశుద్ధం, ఇతర అవసరాల కోసం ఖర్చు చేయనున్నారు. కాగా 15వ ఫైనాన్స్ నిధులు సింగరేణి మండలానికి ఒక కోటి 27 లక్షల 35 వేల 87941 గ్రామపంచాయతీల ఎకౌంట్లో జమయ్యాయి. అయితే 2023 24 ఆర్థిక సంవత్సరంలోచేసిన పనులకు సంబంధించి గత పంచాయతీ పాలకవర్గం కు చెల్లించాల్సి ఉంటుంది అయితే నూతనంగా సర్పంచులకు ప్రస్తుతము గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులు చేయాలంటే మా పరిస్థితి ఏంటి అని మండల అధికారులను ప్రశ్నిస్తున్నారు. కొంతమంది సర్పంచులు ఆ నిధులను పాత బకాయిలకు ఇవ్వటానికి సశే మీరా ఒప్పుకోవటం లేదు . దీంతో మాజీ తాజా సర్పంచుల మధ్య వివాదాలకు తావిచ్చినట్లుగా మారింది. దీనికి సంబంధించి ప్రతిరోజు ఎంపీడీవో కార్యాలయానికి మాజీ సర్పంచులు ప్రస్తుత సర్పంచులు అధికారుల చుట్టూ ప్రదక్షి ణాలు చేయడం ఆరంభించారు. అయితే మండల అధికారులు మాత్రం సర్పంచులకు నచ్చచెప్పి ప్రయత్నం చేస్తున్నారు. కాగా నిధుల విషయమై ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ ను వివరణ అడగ్గా 2023 24 సంవత్సరాలకు సంబంధించి ట్రాక్టర్ పెండింగ్ ఈఎంఐలు పారిశుధ్యం పనులకు సంబంధించి చెల్లించాల్సి ఉంటుందన్నారు.






## 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### టి.యు.సి.ఐ పాలేరు ఏరియా కమిటీ ఉపాధ్యక్షులు పెదపాక వెంకన్న పిలుపు

<u>*నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*</u>
కేంద్ర ప్రభుత్వం అవలంభీస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 12వ తేదీన జరుపనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని టి.యు.సి.ఐ పాలేరు ఏరియా కమిటీ ఉపాధ్యక్షులు పెదపాక



వెంకన్నిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి నందు సార్వత్రిక సమ్మె గోడ పత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెదపాక వెంకన్న మాట్లాడుతూ కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా చేసి కార్మిక వర్గానికి అన్యాయం చేస్తుందని ఆయన ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న సమ్మె చేసే హక్కును, కార్మిక సంఘం లు నిర్మాణ హక్కులను లేకుండాకేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 12న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెలో భవన, ఇతర నిర్మాణ రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నవీలే శ్రీనివాసులు, పిచ్చయ్య, నాగరాజు, అక్బర్, శ్రీను, సైదులు, వెంకటేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయిలో సీఎం కప్ గెలుపొందిన నేలకొండపల్లి

### ఓవరాల్ చాంపియన్ షిఫ్ ను సొంతం చేసుకున్న మండలం

<u>*నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*</u>
పాలేరు డివిజన్ స్థాయిలో నిర్వహించిన సీఎం కఫ్ పోటీలలో నేలకొండపల్లి మండలం విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం గా ఓవరాల్ చాంపియన్ షిప్ ను సొంతం చేసుకున్నారు. డివిజన్ స్థాయిలో నిర్వహించిన పోటీలలో నేలకొండపల్లి మండల జట్టు ప్రభంజనం సృష్టించారు. కబడ్డీ (బాలుర) బాలికలు, వాలీబాల్ బాలికల జట్టు ప్రథమ స్థానం సాధించారు. అథ్లెటిక్స్ లో 100 మీటర్లు, 400 మీటర్లు. దూరంలో ప్రథమ స్థానం. 1 కె.యం.,2 కె.యం, రెండో స్థానం సాధించారు. నేలకొ ండపల్లి మండల జట్టు ఓవరాల్ చాంపియన్ షిప్ ను !! దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు మాట్లాడుతూ పాలేరు డివిజన్ స్థాయిలో నేలకొండపల్లి మండలంను ప్రథమ స్థానం లో నిలిపి, ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయిలో కూడ విద్యార్థులు సత్తా చాటాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు అన్నపూర్ణ, సి.హెచ్.ఝాన్సీరాణి, జయజ్యోతి, సొడేపొంగు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణకు జాతిపిత కేసీఆర్....

# బూతుల పిత రేవంత్....!!

కాంగ్రెస్, బిజెపి రెండు పార్టీల సీఎం రేవంత్....

డైవర్షన్ పాలిటిక్స్ తో ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...

24 నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకత...

జిల్లాలో అన్ని మున్సిపాలిటీలపై గులాబీ జెండా ఎగరవేస్తాం...

రానున్న రోజుల్లో పార్టీ సంస్థాగతంపై ప్రత్యేక దృష్టి..

పలు కమిటీలు నిర్మాణం...

ప్రభాతవార్త ప్రతినిధితో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధు...

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :**

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ కు కే సీఆర్ జాతిపిత అయితే ముఖ్యమంత్రి స్థానంలో ఉండి నిత్యం బూతులు మాట్లాడే రేవంత్ రెడ్డి బూతుల పితగా పేరు తెచ్చుకున్నారని బి ఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీలో ప్రచారం నిర్వహిస్తున్న ఆయనను ప్రభాతవార్త ప్రతినిధి కలవగా పలు విషయాలను పంచుకున్నారు.. రాష్ట్ర రాజకీయాలలో కేసీఆర్ ది చెరగని ముద్ర అని, 14 ఏళ్ల అలుపెరగని పోరాటం చేసి ప్రాణాలను తెగించి, వందల మంది అమరవీరుల సాక్షి గా కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించారని, కొట్లాడి సాధించిన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి తన స్థాయిని మరిచి, విచక్షణ కోల్పోయి కేసీఆర్ లాంటి వ్యక్తులను టార్గెట్ చేసుకోవడం దుర్మార్గం అన్నారు. నీతిమాలిన రాజకీయాలను చేస్తూ కాంగ్రెస్ పార్టీ అవకాశవాద విధానాలకు పాల్పడుతుందని ధ్వజమెత్తారు. ఒకే వ్యక్తి రెండు పార్టీల సీఎంగా ఉండడం అరుదైన విషయమని అలాంటిది రేవంత్ రెడ్డి కాంగ్రెస్, బిజెపి పార్టీల ఏక సీఎంగా వ్యవహరించడం ప్రత్యేకత అన్నారు. తెలంగాణ ప్రజలు అమాయకులు కారని ఏ సమయంలో ఏ నిర్ణయం తీసుకోవాలో వారికి తెలుసునన్నారు ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి ముచ్చమటలు పట్టించిన ఓటర్లు ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో కూడా తగిన గుణపాఠం చెబుతారని తాతా మదు హెచ్చరించారు. అధికారం, డబ్బు తో ఏదైనా చేయాలని తలంపుతో ఉన్న కాంగ్రెస్ నాయకులకు పట్టణ ఓటర్లు దీటుగా సమాధానం చెబుతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ప్రభా త వార్త ప్రతినిధితో పలు విషయాలను గురించి మాట్లాడారు...

**బూతుల సీఎం రేవంత్...**

రేవంత్ రెడ్డి తాను ముఖ్యమంత్రిని అనే స్థాయిని మరిచి ఒక గల్లీ నాయకుడిలా మాట్లాడుతున్నాడని తాతా మధు విమర్శించారు. విషయ ప్రాతిపదికన



రాజకీయ విమర్శలు చేస్తే బాగుంటుంది తప్ప వ్యక్తులను, వ్యక్తిగత జీవితాలను టార్గెట్ చేసుకొని ఒక పద్ధతి ప్రకారం వేధించే విధానానికి పాల్పడటం రేవంత్ రెడ్డికి తగదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 24 నెలలు అవుతుందని ఇప్పటివరకు ఆ ప్రభుత్వం ప్రజలకు ఏమి చేసిందో చెప్పకుండా కేసీఆర్, కేటీఆర్ ను, హరీష్ రావు లను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని తెలిపారు. బి ఆర్ ఎస్ హయాంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను విమర్శించి వాటికి రెట్టింపు పథకాలను ప్రజలకు అందిస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చాక వారిని వంచించారన్నారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేశారని అన్నారు. ఇచ్చిన హామీలలో చెప్పిన వాగ్దానాలలో కానీ వాటిలో ఏ ఒక్కటి అమలు చేయలేకపోతున్నారని అన్నారు. వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకొని డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. కాళేశ్వరం కూలిందని అబద్ధపు ప్రచారాన్ని చేసి చివరికి ఏమీ నిరూపించలేకపోయారని అన్నారు. ఫార్ములా రేసు లో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని కేటీఆర్ పై విమర్శలు చేసి దానిని నిరూపించలేకపోయారని, ఫోన్ టాపింగ్ విషయంలో టీవీ సీరియల్సులె ఒకరి తర్వాత ఒకరిని సిట్ పేరుతో విచారించడం తప్ప ఆ కేసులో బి ఆర్ఎస్ నాయకులను ఏమీ చేయలేకపోయారని అన్నారు. ఇలాంటివి ప్రతి విషయాన్ని డైవర్షన్ చేయడం తప్ప ప్రజలకు లబ్ది చేకూరే పని ఇంతవరకు ఏ ఒక్కటి చేయలేదని తాత మధు అన్నారు.. సంక్షేమ పథకాలను అందించడంలో కాంగ్రెస్ ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. 4000 పింఛన్ ఇస్తానని ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రైతులకు రుణమాఫీ ఏమైందని అన్నారు. రైతుబంధు ఎటు పోయిందని విమర్శించారు... ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాడంత హామీలు ఏమయ్యాయో తెలియడం లేదన్నారు ఈ విషయంలో ప్రజలు వాస్తవాలను తెలుసుకున్నారని అందుకనే వారు తమ ఓటుతో కాంగ్రెస్కు బుద్ధి చెబుతున్నారని తాత మధు తెలిపారు.

**ఐదు మున్సిపాలిటీలలో విజయం సాధిస్తాం...**

ఖమ్మం జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆ వైపుగా ఓటర్లు ఆలోచిస్తున్నారని ఎమ్మెల్సీ తాతా మధు తెలిపారు. సర్పంచి ఎన్నికలలో వచ్చిన ఫలితాలే మున్సిపల్ ఎన్నికలలో కూడా వస్తాయని అంతకంటే ఇంకా మెరుగ్గానే ఫలితాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీలో ఓటర్లు ఇచ్చే తీర్పుతో కాంగ్రెస్ నాయకులకు దిమ్మతిరుగుతుందని తాతా మధు పేర్కొన్నారు. ఏదులాపురం, వైరా, సత్తుపల్లి, మధిర, కల్లూరు మున్సిపాలిటీలను బిఆర్ఎస్ గెలుచుకుంటుందని అన్నారు. సిపిఎంతో కొన్నిచోట్ల, సిపిఐ తో కొన్ని వార్డులలో, తెలుగుదేశంతో మరికొన్ని వార్డులలో సర్దుబాటు చేసుకున్నామని తెలిపారు.. ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని, ఉద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని, ఇప్పటికే పట్టణాలలో ఓటర్లు బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపారని తద్వారా మార్పు సాధ్యమవుతుందన్నారు... మున్సిపాలిటీలలో గత వైభవాన్ని బి ఆర్ఎస్ నిలుపుకుంటుందని తెలిపారు.. కాకపోతే కొన్నిచోట్ల అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, పోలీసులు తమ పార్టీ కార్యకర్తలను వేధిస్తున్నారని, పోటీ చేయకుండా అడ్డుకొని ఇబ్బందులు చేశారని వాటి ద్వారా అక్కడక్కడ కొంతమేర నష్టం వాటిల్లే అవకాశం ఉందని అయినప్పటికీ వాటన్నింటిని తట్టుకొని బీఆర్ఎస్ పట్టణాలలో గులాబీ జెండా ఎగరవేస్తుందని తాత మధు ధీమా వ్యక్తం చేశారు..

**అంతా కేసీఆర్ వర్గమే..**

అధికార పార్టీ ఆరోపణలు చేస్తున్న విధంగా తమ పార్టీలో ఎలాంటి వర్గాలు లేవని తాత మధు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో 100 వర్గాలు ఉంటాయని బి ఆర్ఎస్ లో ఒకే వర్గం అని అది కేసీఆర్ కేటీఆర్ వర్గమే మాత్రమే అన్నారు. వారిద్దరూ ఏది ఆదేశిస్తే దానిని అమలు చేయడమే మా విధానం అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో కేటీఆర్ ఆదేశాల మేరకు ముఖ్యమైన నాయకులందరూ మున్సిపాలిటీలకు ఇన్చార్జిలుగా వ్యవహరించారని వారి ఆధ్వర్యంలో మున్సిపాలిటీలలో విజయకేతనం ఎగురవేస్తామన్నారు.. రానున్న రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేస్తామన్నారు.. సంస్థాగతంగా పార్టీని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు.. గ్రామ కమిటీల నిర్మాణం, మండల కమిటీలు, జిల్లా కమిటీలు త్వరలోనే నిర్మాణం జరుగుతుందని కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఎప్పుడు ఉంటుందన్నారు ...

# ఎన్నికల ప్రచారం ముగిసిన నేపథ్యంలో నిషేధాజ్ఞలు అమలు

**: పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లాలోని మునిసిపాలిటీలకు నిర్వహిస్తున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం సోమవారం సాయంత్రం 5.00 గంటలతో ఎన్నికల ప్రచారం ముగిసిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ప్రచారం ముగిసిన అనంతరం అమల్లోకి వచ్చే ప్రచార నిషేధ కాలం ( సైలెన్స్ పీరియడ్) సమయంలో ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారం, మైక్‌లు, లౌడ్ స్పీకర్లు, ప్రచార వాహనాలు, పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు లేదా ఇతర ప్రచార కార్యక్రమాలు నిర్వహించడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. అదేవిధంగా సోషల్ మీడియా,



వాట్సాప్ గ్రూపులు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూడా ఎలాంటి ఎన్నికల ప్రచారం, అభ్యర్థులకు అనుకూలంగా లేదా వ్యతిరేకంగా సందేశాలు పంపడం నిషేధమని తెలిపారు. ఈ అంశంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ రోజు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టిందని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించడం జరిగిందని, ఫ్లయింగ్ స్క్వాడ్స్, క్విక్ రెస్పాన్స్ టీమ్‌లను సిద్ధంగా ఉంచినట్లు వెల్లడించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమ మద్యం రవాణా, నగదు పంపిణీ, బెదిరింపులు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు సూచనలు చేస్తూ, ఎన్నికల నిబంధనలను గౌరవించి, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు సహకరించాలని, ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు అధికారులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ కోరారు.



# ప్రైవేట్ హాస్పిటల్స్ ని తనిఖీ చేసిన వైద్యాధికారులు...

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ ఆదేశానుసారం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చైతన్య జిల్లాలోని కొత్తగూడెం మండలంలో లోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేయడం జరిగినది. రికార్డులు పరిశీలించడం జరిగినది బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ను సక్రమంగా నిర్వహించాలని, మరియు ఆఫ్లైన్ రిజిష్టర్లు ల్యాబ్ నందు మెయింటైన్ చేయాలని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో నాగలక్ష్మి ,, హెల్త్ సూపర్వైజర్ దేవా, జూనియర్ అసిస్టెంట్ ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

# ఊరెళ్ళి పో(ఇంది) తోంది..!

## మారిన జీవనశైలి.

## కనుమరుగవుతున్న గ్రామాల ఆనవాళ్లు.

ఏన్కూరు, ఫిబ్రవరి 09, ప్రభాత వార్త :

ఊరు అక్షరాలు రెండే..అందులో లెక్కలేని అనుభూతులు..కొందరు మనుష లు..కొన్ని ఇండ్లు..అనుకుంటే పొరపాటే ఊరిలో ఉండే ప్రతి చెట్టు..ప్రతి రా యితో అనుబంధాలు ముడిపడి ఉంటాయి.బంధుత్వం లేకున్నా వరుసలతో పిలిచే పిలుపులు..మనిషి కష్ట సుఖాన్ని కండ్లను చూసి సహాయం చేసే చేతు లు..పైసా సహాయం చేయకున్నా..కష్టాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఇచ్చే మాట లు..నువ్వు ఎదుగుతూ ఉంటే ఈర్ష్య లేని మురిసిపోయే కల్మషం లేని మను షులు..ఇంకా ఎన్నో అవి ఇప్పుడు లేవు.ఇంకా ఎన్నో మాయం అయిపోతు న్నాయి.ఊరెళ్ళి పో(ఇంది) తోంది.ఒకప్పుడు రాత్రి పన్నెండు అయినా పది మంది ఒక దగ్గరకు చేరి కష్టసుఖాలు పంచుకునేవారు.ఇప్పుడు గ్రామాలలో పొద్దు పోయిందంటేనే ఇంటి తలుపులు మూసుకు పోతున్నాయి.టీవీలు..సె ల్ ఫోన్లు..బిజీగా ఉంటున్నాయి.అవసరం లేనిదే పలకరింపే భాగ్యమైనది.ప రాయి మనుషుల సంగతి అటు ఉంచితే ఇంట్లోనే మాట్లాడుకోవడం చాలా వ రకు తగ్గిపోయింది.పల్లెల్లో సైతం ఈర్ష్య ద్వేషాలు పెరిగిపోయాయి.పల్లె జీవి తం..సరళమైన మరియు ప్రకృతితో అనుబంధించబడి ఉంటుంది.పల్లెలు న గరాలవలే కాదు ఇక్కడ ప్రజలు ప్రశాంతంగా మరియు స్వేచ్ఛగా తమ జీవితా లను గడుపుతారు అనే గతంలో పేరు ఉండేది.పల్లె యొక్క పచ్చని వాతావర ణం..స్వచ్ఛమైన గాలి..సహజ సౌందర్యం ప్రజలకు ప్రశాంతమైన..ఉల్లాసమై న వాతావరణాన్ని ఒకప్పుడు అందించే ది.అవి ఇప్పుడు ఉన్నాయా..? పచ్చ నైన పాడిపంటలు తగ్గాయి..చల్లగాలికి పరవసించే పువ్వులు..ఆ నవ్వులు లే వు..కోయిల కూతలు లేవు..అరుగు



మీద ఆడంగులు ముచ్చట్లు లేవు..ఊరి కంటూ కట్టుబాట్లు లేవు..ఐక్య మత్యపు ఛాయలు లేవు..ఎవరికి వారే య మునా తీరే.గ్రామాలలో తాగి ఊగే వారి సంఖ్య పెరిగిపోతుంది.గతంలో పెద్ద లంటే భయం..భక్తి ఉండేది..ఇప్పుడు అవేమీ లేవు..అంతా మారిపోయింది.అప్పటి అనుభూతులను పొందిన వారు..ఇప్పుడు గుర్తు చేసుకుని కళ్లకు నీ ళ్లు తెచ్చుకునే వారు ఉన్నారు. పిండి..కారం రుబ్బుకునేందుకు రోళ్లు..ధాన్యం దంచుకునేందుకు రోకండ్లు..రొట్టెలకు పెనం ఇప్పుడు లేవు.అప్పటి ఆటలు.. పల్లెల్లో కాలక్షేపానికి గతంలో అష్టా చమ్మా..తొక్కుడు బిళ్ళ..చిర్ర గోనె..దాగు డుమూతలు..వీరి వీరి గుమ్మడి పండు వీరి పేరేమిటి..గోలీల ఆటలు..బెచ్చ కొట్టుడు..బొంగరం ఆటలు..గోడి బిళ్ళ..కోతికొమ్మచ్చి ఆటలు ఇవన్నీ కాలక్షే పానికే కాకుండా వ్యాయామానికి ఉపయోగపడే వి.పిల్లల మెదడు షార్ప్ గా ఉండేందుకు కొన్ని ఆటలు ఉపయోగపడేటివి. ఇప్పుడు సర్వ ఆటలకు సెల్ ఫోన్ ఒకటే సాధనం అయినది. సలహాలు ఇచ్చేవారు లేరు..తీసుకునేవారు లేరు..పల్లెల్లో గతంలో కష్ట సుఖం చెప్పుకునేందుకు పెద్దరికం వహించే వారు లేరు. సలహాలు సూచనలు ఇచ్చేవారు ఉండేవారు..ఇప్పుడు లేరు.ఆనాడు పల్లెల్లో నాటకాలు..బాగోతాలు..రామాయణం..హరికథలు ఉండేవి.ఇప్పుడు అన్నిం టికీ టీవీ ఒకటే అందుబాటులోకి వచ్చేసింది.టీవీలో సీరియల్ లు.. ఇంకా సినిమాలు..వెబ్ సిరిస్ లు..మార్పు పల్లెల్లో ఒక్క విషయములోనే కా దు అనేక రంగాలలో స్పష్టంగా మార్పులు ఏర్పడుతున్నాయి.రాను రాను గ్రా మాలలో మార్పు..అన్నింటి పై ప్రభావం పడుతుంది.

# ఈ సి ఆర్ మాడ్యూల్ ను ఆవిష్కరించిన ఎంఈఓ వెంకట్

**విద్యార్థులు సులభంగా చదువుకునేందు కు ఉపయోగకరంగా మాడ్యూల్ తయారీ**

**మాడ్యూల్ ను తయారుచేసిన గరిడేపల్లి**

**హెచ్ఎం తోటమళ్ళ పవన్ ను అభినందించిన ఎంఈఓ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు**

కామేపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిప్రతిష్టాత్మకంగా తీసుకొని జిల్లాలోని ప్రభు త్వ పాఠశాలల్లో అమలుపరుస్తున్న ఈసీ ఆర్ (ఎవరీ చైల్డ్ రైట్స్ )కార్యక్రమానికి అ నుగుణంగా విజయవంతంగా నిర్వహించ డానికి రూపొందించబడిన ఈసీఆర్ మాడ్యూల్ ను కామేపల్లి మండల విద్యా శాఖ అధికారి గుగులోత్ వెంకట్ ఎం ఆర్ సి లో సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మాడ్యూల్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థు లకు ఇంగ్లీషు,పొలిటిక్స్ కి ప్రొనౌన్షియేషన్ కి చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ మాడ్యూల్ ను తయారు చేసినందుకు గరిడేపల్లి ప్రభుత్వ ప్రాథమి కోన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు తోటమళ్ళ పవన్ ని ఆయన అభినందిం చారు.అదేవిధంగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ.శైల, పి.జ్యోతి మాట్లాడుతూ ఈ మాడ్యూల్ విద్యార్థుల కు, ఉపాధ్యాయులకు కూడా ఉపయోగప డుతుందని,చాలా బాగుందని తెలిపా రు.అదేవిధంగా పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ మాడ్యూల్ పిల్లలు సులభంగా ఇంగ్లీషు చదవటానికి ఉప యోగపడుతుందని తెలిపారు.ఈ కార్య క్రమంలో పి ఆర్ టి యు జిల్లా బాధ్యులు ముదిరెడ్డి మురళి రెడ్డి మాట్లాడుతూ ఈ మాడ్యూల్ విద్యార్థులు ఆడుతూ పాడు తూ నేర్చుకునే విధంగా ఉందని తెలిపా రు.తోటమళ్ళ పవన్ మాట్లాడుతూ ఒక పదాన్ని చదివేటప్పుడు... ఏ లెటర్ పక్కన అయితే వొవెల్ సౌండ్ ఉండదో, దానిని సగమే చదవాలని ... వొవెల్ సౌండ్ ఉన్నదాన్ని ఆ పలికే అక్షరంతో చదవాలని కలిపి చదవాలని రీడింగ్ ట్రిక్స్ చెప్పారు.ఉదాహరణకు "రెస్పెక్ట్" పదాన్ని ఎలా చదవాలో చెప్పారు.ఈ కా ర్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నా యకులు ఎం.నారాయణ, జర్పల జైబా, జక్కుల వెంకటేశ్వర్లు,లింగ నాయక్, మూ న్య, ఎం.సత్యనారాయణ, రత్నకుమారి, డి.మాలిక,లీల వినోద పాల్గొన్నారు.



# ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**- ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి**

**- మీడియా సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ**

కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం ముగియడంతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ డిఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ తేదీన జరగబోయే ఎన్నికలు సజావుగా జరిగేలా పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు కొత్తగూడెం పట్టణ పరిధిలోని 33 డివిజన్లలో 34,000 రూపాయల విలువగల 40 లీటర్ల మద్యాన్ని, 2,70,000 రూపాయల విలువ గల 5.5 కేజీల ప్రభుత్వ నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్టర్ను ఉల్లంఘించినందుకు గాను మూడు కేసులు నమోదు



చేయడం జరిగిందని,110 కేసుల్లో 258 మంది సమస్యాత్మక వ్యక్తులను బైండోవర్ చేయడం జరిగిందని వివరించారు.33 డివిజన్లలోని 41 పోలింగ్ స్థానాలలో 110 పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఇందులో 65 పోలింగ్ కేంద్రాలు సున్నితమైనవిగా,45 సాధారణ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు.ఓటర్లను ప్రలోవ్ పెట్టే విధంగా ఎవరైనా మద్యం నగదు ఇతరత్రా వస్తువులను సరఫరా చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఎవరైనా శాంతిభద్రతలకు విగాథం కలిగించేలా ప్రవర్తిస్తే ఉపేక్షి ంచేది లేదని

# ముగిసిన శీ సాతి భవాన్ధిల మహాజాత

**- వారం రోజులపాటు ప్రత్యేక పూజలు చేసిన భక్తులు**

లక్ష్మీ ్మదేవిపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:

బంజారాల ఆరాధ్యదైవాలు అయిన శ్రీశ్రీశ్రీ సాతి భవాని అమ్మవార్ల మహాజాతర ఉత్సవం వారం రోజులపాటు ఎంతో వైభవంగా కొనసాగింది. ఈనెల 3వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీ ్మదేవిపల్లి మండలం బావోజీతండా గ్రామ పంచాయతీ, శేఖరంబంజర గ్రామంలో ఉన్న ్శ్రీ జగదాంబ మేరామా, సంత్ సేవాలాల్ మహరాజ్ దేవస్థానం ప్రాంగణంలో ప్రారంభమైన మహాజాతర సోమవారంతో ముగిసింది. గుగులోత్ భీముడు నాయక్ సౌజన్యంతో తయారు చేసిన అమ్మవార్ల విగ్రహాలను తొలిరోజు మంత్రోచ్ఛరయల మధ్య ప్రతిష్ఠించారు. బంజారాల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ శంకర్‌నాయక్, వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహాజాతరకు వివిధ ప్రాంతాల నుంచి భక్తజనం తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాధు సంత్‌లు గణేష్ మహారాజ్, రాములు సాధు, రమేష్ సాదు, సురేష్, స్వామి, బాలు సాదు, శంకర్ సాదు, రాందాస్ సాదు, రాంపాల్ సాదు, సక్రు సాధు, కృష్ణ సాదు, గురు సాదు, నీలాబాయి, చంద్రకళ, కవితల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, బోగ్‌బండారో, హోమాలు, అభిషేకాలు నిర్వహించి బంజారాల ఆరాధ్య దైవాలు అయిన మత్రాల్ భవాని, మేరామా జగదంబ భవాని, జ్వాల్ప భవాని, తుల్జా భవాని, ద్వాలంగళ్ భవాని, హింగ్లా భవాని, కేంకాళి



భవాని అమ్మవార్లను కొలుచుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతోపాటు మహబూబాబాద్, ఖమ్మం, ములుగు జిల్లాల నుంచి సాధు సంత్‌లు, బంజారా ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఈ మహాజాతరలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లను ప్రసన్నం చేసుకున్నారు. ఈ మహాజాతర కార్యక్రమాల్లో జేఏసీ గౌరవ అధ్యక్షులు భూక్య రమేష్ రాథోడ్, బానోత్ రాములు నాయక్, అజ్మీర శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శులు ధరావత్ కాన్షిరాం, గుగులోత్ కేశవ్ నాయక్, మూడ్ జయరాం, ట్రెజరర్ బానోత్ రమేష్, కో కన్వీనర్లు బానోత్ మోహన్, బాలకృష్ణ, గుగులోత్ మోహన్, జాటోత్ భరత్, లావుడియా హనుమంతు, బాబూలాల్, గుగులోతు బద్రు, బానోత్ భరత్, నునవత్ రవి, మురళి కృష్ణ, జేఏసీ మహిళ విభాగం నుండి బట్టు మంజుల, భూక్యా రుక్మిణి, మాలోత్ ఘంసి, రుక్మిణి బాయి, ధరావత్ రమ, సోషల్ మీడియా వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి: గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్

**ములకలపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** గత మూడు నెలలుగా



పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను తక్షణమే విడుదల చేయాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ములకలపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో యూనియన్ మండల అధ్యక్షుడు చిక్కుల శ్రీను, కార్యదర్శి గంటా శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చాలీచాలని వేతనాలతో కార్మికుల కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, పెరిగిన నిత్యావసర ధరలతో అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామపంచాయతీ కార్మికులందరికీ కనీస వేతనంగా రూ.26 వేలుగా నిర్ణయించి తక్షణమే అమలు చేయాలని, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ప్రతి నెల మొదటి వారంలోనే ్గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరిస్తోందని యూనియన్ నాయకులు విమర్శించారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించని పక్షంలో రాష్ట్రవ్యాప్త సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పసుపులేటి వెంకటేశ్, వర్క రుక్మధరావు, మేకల రమేష్, వాగ్గేల దారయ్య, గుగులోతు శంకర్, శనగాని శంకర్, వెంకన్న, రాజు, చిట్టిబాబు, రాఘవులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల కోసం 9381082501 నంబర్‌ను సంప్రదించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహిస్తున్న మున్సిపల్ ఎన్నికలును పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు, సైలెన్స్ పీరియడ్‌లో అక్రమ ప్రచారాలు, ఎంసిఎంసి అంశాలు, మీడియా సెల్ సమాచారం సహా ఇతర ఎన్నికల ఫిర్యాదులను ప్రజలు కంట్రోల్ రూమ్‌కు తెలియజేయవచ్చని పేర్కొన్నారు. ఈ కంట్రోల్ రూమ్ 24 గంటల పాటు పనిచేస్తూ, అందిన ప్రతి ఫిర్యాదుపై తక్షణమే విచారణ చేపట్టి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందుకోసం 9381082501 నంబర్‌ను కేటాయించినట్లు వెల్లడించారు.